మనోహరమైన సువాసనలను వెదజల్లు
బైకో ప్రొడక్ట్స్ వారి
12 రకముల సెంట్లు
ఉండాలను, ఉల్లాసమును
కలిగించును
Mattupalli Sambamurthy
Arundelpet, Guntur-2

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 239

S. యోగం
ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

విజయవాడ, శుక్రవారం 3-12-1965 THE ANDHRA PATRIKA MORNING 6 పుటలు : 8 పైసలు

వీలైనంత త్వరలో రెవెన్యూబోర్డు రద్దు: సచివాలయంతో విలీనం

ఎక్సిక్యూటివ్ కార్యదర్శుల హోదాతో కమీషనర్లుగా ఇప్పటి బోర్డు సభ్యుల నియామకం

ప్రభుత్వ పరిపాలనా సంస్కరణల సంఘం సిఫార్సు: శాసనసభకు నివేదిక సమర్పణ

కార్యదర్శుల ఆధిపత్యం క్రింద వివిధ శాఖాధిపతులకు సంయుక్త కార్యదర్శుల హోదా: ఫైళ్లనడకలో జాగు నివారణకు ఏర్పాటు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, డిసెంబరు 2:

ఇప్పుడున్న రూపంలో రెవెన్యూబోర్డును రద్దుచేసి, అది నిర్వహిస్తున్న కార్యకలాపాలను కమీషనర్లకు అప్పగించాలనీ, బోర్డు స్థానే ఏర్పాటు అయ్యే శాఖల అధిపతులుగా వారు వ్యవహరించాలనీ పరిపాలనా సంస్కరణల సంఘం అక్టోబరు 31 వ తేదీన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో సిఫార్సు చేసింది.

కొత్తగా ఏర్పాటుఅయ్యేకమీషనర్లు ప్రస్తుతంరెవెన్యూ బోర్డు నిర్వహిస్తున్న కార్యకలాపాలను నిర్వహిస్తారు. వారికి ఎక్స్ ఆఫీషియో సెక్రెటేరియట్ హోదా వుంటుంది.

శాఖ అధిపతులు ఎక్స్ ఆఫీషియో సంయుక్త కార్యదర్శులుగా వ్యవహరించాలని, శాఖాధిపతి కార్యాలయంనుంచి సచివాలయానికి ఒకే స్థాయి వెళ్లే ఏర్పాటు జరగాలని సంఘం సూచించింది. పరిపాలనలో జాప్యం కలుగుటకే ఉద్దేశ్యంతో ఈ సూచన చేస్తున్నట్లు వివరించింది.

వివిధశాఖలలో పరిపాలనా విభాగం ఉండాలనీ, ఈ రెండు విభాగాలు కూడా కార్యదర్శి ఆజ్ఞాయితీలోనే కార్యదర్శి పని చేయాలనీ కూడా పరిపాలనా సంస్కరణల సంఘం సిఫార్సు చేసింది. పరిపాలనా విభాగంలో సెక్రెటేరియట్ ఉపవిభాగం, ఆర్థిక ఉప విభాగం, పనూ ఉప విభాగం, ప్రజాసంబంధాల ఉప విభాగం ఏర్పాటు కావాలని వివరించింది.

ఈ నివేదికను ప్రభుత్వం నేడు శాసనసభ ముందు ఉంచింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ పరిపాలనా సంస్కరణల సంఘాన్ని 1964 ఏప్రిల్ 27 వ తేదీన ఏర్పాటు చేసింది. ఆ సంఘం తన నివేదికను 1965 అక్టోబర్ 31 వ తేదీన రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఆ నివేదికను 1965 డిసెంబర్ రెండవ తేదీన శాసనసభకు సమర్పించారు.

రాష్ట్ర రెవెన్యూమంత్రి శ్రీ సూరకల రామచంద్రారెడ్డి అధ్యక్షుడుగా ఉన్న పరిపాలనా సంస్కరణల సంఘంలో శ్రీయుతులు ఎస్. బి. పి. పట్టాభిరామారావు, పి. బి. రాజు, తెన్నేటి విశ్వనాథం, ఘులాంహైదర్, ఆర్. ఎల్. గుప్తా, వి. కె. రావు సభ్యులు. శ్రీ ఎన్. యోగానంద్ ఈ సంఘానికి కార్యదర్శిగా వ్యవహరించారు.

నివేదిక ప్రభుత్వానికి అందిన తర్వాత ఇంత త్వరగా ప్రచురించడమనేది చెప్పుకోదగిన విశేషం. ఎందుకన్నగంటే సాధారణంగా నివేదికను ప్రచురించే ముందు దాని లోని ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించవలసి ఉన్నదంటూ ప్రభుత్వం కొంత వ్యవధిని తీసుకొంటుంది.

పరిపాలనా సంస్కరణల సంఘం తన నివేదికలో రాష్ట్ర పరిపాలనా వ్యవస్థలో పెక్కు విప్లవాత్మకమైన సంస్కరణలను సిఫారసు చేసింది.

వివిధ శాఖల అధిపతులు ఎక్స్ ఆఫీషియో సంయుక్త కార్యదర్శులుగా ఉండాలనేది యీ సిఫార్సులో ముఖ్యమైన అంశాలలో ఒకటి. శాఖ అధిపతి కార్యాలయం నుండి సచివాలయానికి వెళ్లే ఏ విషయం స్థానంలోనూ ఒకే స్థాయిలో ఉండాలనేది మరొక సిఫార్సు దానివలన పరిపాలనలో జాప్యం తగ్గుతుంది.

రెవెన్యూ బోర్డును సంబంధించినంతవరకు మరొక ముఖ్యమయిన సిఫార్సు రెవెన్యూ బోర్డు సీనియర్ సభ్యుడు రెవెన్యూ శాఖ కార్యదర్శిగా నియమించబడటం. ఇంతవరకు రెవెన్యూబోర్డు నిర్వహిస్తున్న లంకాలను ఆయా లంకాల కమీషనర్లు నిర్వహిస్తారు. సాధ్యమైనంత త్వరలో రెవెన్యూబోర్డును రద్దు చేయాలని సిఫార్సు చేశారు.

రెవెన్యూ బోర్డు రద్దు అయ్యేంతవరకు వివిధబట్టాల ప్రింట్ లూ బోర్డును గల అధికారాలు కొత్తగా నియమించబడనున్న కమీషనర్లతో ఇవ్వబడి నిర్వహిస్తారు. ఇప్పుడు. లు. యిచ్చబడిన రెవెన్యూ బోర్డును పునర్నిర్మించటం జరుగుతుంది.

జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ చైర్మన్ దర్శిగా ఒక సీనియర్ ఐ. ఎ. ఎస్. అధికారిని నియమిస్తారు. అయితే యీ అధికారి జిల్లా కలెక్టరు కంటే సీనియర్ అయుండరు.

విజిలెన్స్ కమీషనర్ అధికారాలను యింకా పై విస్తృతం చేస్తున్నారు. ఇకపై ప్రభుత్వోద్యోగులు, అధికారులు తమ కష్టాలను సరాసరి ఆయనకే నివేదించుకొనవచ్చును. ఇకముందు విజిలెన్స్ కమీషనర్ ఆయా సందర్భంలో అవసరమైన పత్రాలు మొదలయిన వాటిని పరిశీలించి అన్యాయం జరిగిన చోట తమ తీర్పును ప్రభుత్వానికి తెలియజేస్తారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ తీర్పులలోనే దానిని గూడ ప్రభుత్వం యథా తథంగా ఆమోదిస్తుంది.

ఆవినీతికి సంబంధించినంతవరకు యీ సంఘం సలహాసంఘం సిఫార్సులనే ఆమోదించింది. ప్రభుత్వోద్యోగులలోనూ, మంత్రులు శాసన సభ్యుల విషయమైన వచ్చిన ఆవినీతి ఆరోపణల్లో యిది వర్తిస్తాయి.

పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు నియమించిన పార్లమెంటు సభ్యులలోను, శాసన సభ్యులలోనూ గల సంఘాలు ఉద్యోగుల తదితరుల నియామాలపని తదితరు చేయాలనీ, వాటిని ఒక తీర్మానంద్వారా శాసన సభలు ఆమోదించాలని, వీటిని అతిక్రమం

(మిగతా 2 వ పేజీలో)

సర్-విజయా హఠాన్మరణం

వారణాసి, డిసెంబర్ 2: విజయనగరం మహారాజకుమార్ డాక్టర్ విజయ (విజ్జీ) తన 60 వ ఏట నేటి ఉదయం ఇక్కడ హఠాన్మరణం చెందారు.

డాక్టర్ విజయ గతరాత్రి మామూలుగానే నిద్రపోయారు. కాని నేటి ఉదయం మరి లేవలేదు. గతరాత్రి ఆయన నేపాల్ రాజదంపతులకు విందు చేశారు. విజ్జీ మరణ వార్త తెలియగానే నేపాల్‌రాజు మహేంద్ర, రాణి రత్న, తమ అగ్రాన్ ప్రయాణాన్నికొంచెం సేపు వాయిదావేసుకుని మహారాజకుమార్ భవనానికి వచ్చి తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

విజ్జీకి పార్లమెంటులో సభ్యత్వం ఉన్నది. ఆయన క్రికెట్ ఆటలో అంతర్జాతీయంగా మంచిపేరు సంపాదించుకొన్నారు.

డాక్టర్ విజయ 1905 డిసెంబర్ రెండవ తేదీన విజయనగరంలో జన్మించారు. మహారాజ పుష్పపతి విజయరామ గజపతిరాజు ఆయన తండ్రిగారు. అజ్మీర్‌లోని ప్రిన్సెస్ కళాశాలలోను, లండన్‌లోని హెయిలీబరీ పబ్లిక్ స్కూలులోను విజ్జీ విద్యాభ్యాసం చేశారు. 1936 లో బ్రిటిష్ ప్రభుత్వం ఆయనకు సర్ బిరుదునిచ్చింది. భారత ప్రభుత్వం వారు 1958 లో ఆయనకు "పద్మభూషణ్" బిరుదును ప్రదానం చేశారు.

పది లక్షల రూపాయలు విలువగల తన పూర్వీకుల ఆస్తిని ఆయన కోరుకోండాసైనిక పాఠశాలకు విరాళంగా యిచ్చారు.

1932 నుంచి 37 వరకు, 1946

(మిగతా 2 వ పేజీలో)

విభిన్న వాతావరణ పరిస్థితులలో నివసిస్తున్న మన సైనికుల వాస్తవమైన అవసరాలను, ఇబ్బందులను గురించి తెలుసుకోవడానికి ఉత్తరం అగ్రశ్రేణి ప్రాంతాలకు వెడుతున్న 75 మంది శాస్త్రవేత్తలు (రక్షణ శాఖ) కాన్పూరులో నవంబర్ 29 వ తేదీన, సాయుధ దళాల ప్రధానాధికారి జనరల్ చౌధురిని, రక్షణశాఖ శాస్త్రీయ సలహాదారు డాక్టర్ భగవంతాన్ని కలుసుకొన్నప్పటి చిత్రం.

అవినీతి నిర్మూలన:

నందా కృషికి ప్రధాని ప్రశంస

దేశీయాంగ మంత్రిపదవి కొనసాగించాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 2: దేశీయాంగ మంత్రి శ్రీ జి.ఎల్. నందా సాగిస్తున్న అవినీతి నిర్మూలన ఉద్యమంపట్ల ప్రధాని శ్రీ శాస్త్రి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేస్తూ, ఆయనను ఆ పదవిలో ఉండి తన కృషిని కొనసాగించవలసిందిగా శ్రీ నందాను కోరినట్టు తెలుస్తున్నది.

కేంద్రరంగంలో తన అవినీతి నిర్మూలన ఉద్యమం ప్రభావం కొనసాగడంలో తాను విఫలమైనవనీ, తాను దేశీయాంగమంత్రి పదవికి అర్హుడుగా భావించబోనని శ్రీ నందా 1963లో దేశీయాంగ మంత్రి పదవిని చేపట్టినప్పుడు ప్రకటించారు.

దేశీయాంగమంత్రి ఇటీవల ప్రధాన మంత్రికి లేఖ వ్రాస్తూ, తన కృషిపై ఆయన తీర్పును కోరారనీ, ఆ నిర్ణయం తనకు సంతృప్తికరంగా ఉంటే, సదవినంచి తప్పుకో నగలనని తెలిపారని తెలుస్తున్నది.

ప్రధానమంత్రి తన నిర్ణయం వెల్లడించడానికి ముందు గత రెండు సంవత్సరాలలో జరిగిన అవినీతి నిర్మూలన కృషిపై కేంద్ర నేర పరిశోధక విభాగంలోనూ వివిధ శాఖలు తనకు సంపిన నివేదికలను పరిశీలించినట్టు తెలుస్తున్నది.

దేశీయాంగమంత్రి కృషిని ప్రధానమంత్రి ప్రశంసిస్తూ, రాజీనామాను గురించి ఆలోచించవలదని, ఆయన కృషిని కొనసాగించవలసిందిగా కోరారని తెలుస్తున్నది.

సంచార పౌర రక్షణ దళాల ఏర్పాటు

కేంద్ర సలహా సంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 2

శత్రుదాడులు జరిగినప్పుడు వెంటనే రంగంలో ప్రవేశించి సేవచేసే నిమిత్తం సంచార పౌరరక్షణ దళాలను ఏర్పాటు చేసే ప్రతిపాదనపై నేడు తుదినిర్ణయం గైకొనటం జరిగింది.

పౌర రక్షణ సలహా సంఘం నే డిక్కడ దేశీయాంగ మంత్రి శ్రీ నందా అధ్యక్షతన సమావేశమై ఈ ప్రతిపాదనకు తుదిరూపం కల్పించింది. ఉప మంత్రి శ్రీ యల్. యన్. మిశ్రా, పాటియాలా మహారాజా, లెఫ్టినెంట్ జనరల్ కుల్వంత్ సింగ్ శ్రీ మోహనసింగ్ మరియు కార్యదర్శులు సమావేశానికి హాజరైనారు.

ఈ సంచార పౌర రక్షణ దళాలలో అగ్నిమాపక, రాకపోకలు, సమాచార ప్రసార సౌధనాల నిర్మాణ కృతిగ్రాహులు చికిత్సా మొదలైన కార్యకరాపాల నిర్వహణకు ప్రత్యేక విభాగాలు ఉంటాయి.

కొన్ని నిర్మిత పట్టణాలలో పక్షాని కొకసారియంతున పౌర రక్షణలో అత్యాధునిక విద్యాసాధనాలు ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు దేశీయాంగశాఖ ఆదేశాలను పంపినట్లు ఈ సమావేశంలో తెలిపారు.

గ్రామీణ ప్రాంతాలలో "హోమ్‌గార్డ్ దళాలను" దళములను" "ఉపదళములను"ఏర్పాటు చేయవలసిందని కూడా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది.

జాంబియా అభ్యర్థనకు బ్రిటన్ అంగీకారం

లండన్, డిసెంబరు 2: బ్రిటిష్ నైమానిక దళ నివాసాలను సమకూర్చవలసిందిగా జాంబియా అభ్యర్థనను బ్రిటన్ అంగీకరించినట్లు ప్రధాని విల్సన్ నేడిక్కడ ప్రకటించారు.

హెచ్చు శ్రద్ధతో క్షామ నివారణకు చర్యలు

ప్రభుత్వానికి శాసన పరిషత్తు సభ్యుల విజ్ఞప్తి: ఏర్పాట్లపై రెవెన్యూ మంత్రి వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, డిసెంబరు 2:

రెండవసంవత్సరం రాష్ట్రంలో ఏర్పడ్డవర్షాభావంవల్ల ఏర్పడిన కొరత పరిస్థితులను గూర్చి ప్రభుత్వం హెచ్చు శ్రద్ధ వహించాలని, శాసనపరిషత్తులో ఇవాళ పలువురు సభ్యులు కోరారు.

అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్ష స్థానంలో ఉన్నారు.

కొరత పరిస్థితి చక్కదిద్దాలని ప్రతిపక్షాలవారు, ఒక్క మూడు నాలుగు జిల్లాల్లో తప్ప మిగతా చోట్ల పంటలు వర్షాభావం వల్ల దెబ్బతిన్నవనీ, దెబ్బ ప్రాంతంలో నెల్లూరు తాలూకాల్లో కూడా పంటలు దెబ్బతిన్నవనీ, పేరుకుగాక, బాగా పంట దెబ్బతిన్నదనీ, రెవెన్యూ మంత్రి శ్రీ సూరకల రామచంద్రారెడ్డి చెప్పారు.

పంచనీటి కొరత, పశుగ్రాసం కొరత లేకుండా తగిన చర్య తీసుకోవాలని కలెక్టర్లను కోరినామని రెవెన్యూ మంత్రి అన్నారు. రెవెన్యూ, విద్యా యివ్వాలనేది పరిశీలనలో ఉన్నదనీ, మంత్రులు పర్యటించి పరిస్థితులు తెలుసుకోవాలన్నారు.

రెవెన్యూ శాఖ ఇచ్చిన, ఆదేశాలనీ సక్రమంగా చెయ్యమని కోరారనీ, పెద్ద ప్రాంతాల్లో, పంట దెబ్బతిని, నాలుగేళ్లలో పోలు పంట ఉంటే పూర్తి కిస్తు రెమిషన్, నాలుగు నుంచి ఆరు ఆరాల పంట ఉంటే సగం రెమిషన్ యిస్తున్నామని ఆయన అన్నారు.

కలెక్టర్ల నుంచి నివేదికలు వచ్చాక ప్రభుత్వం చర్య తీసుకుంటుందని, శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు. తెలంగాణాలో పల్లపు ప్రాంతాల్లో, ఎకరానికి 150 కిలోగ్రాములు పండిచోట పూర్తి రెమిషన్, 300 కిలోగ్రాములు పండిచోట సగంరెమిషన్ ఇస్తారని తెలిపారు.

కలెక్టర్లతో గత నెల 25 నుంచి 29 వరకు జిల్లాలు ఉన్నాయనీ, ఇదా పూర్తి నిర్ణయాలు తీసుకోలేదనీ, నిన్న మంత్రివర్గం పరిశీలన చేసిందనీ, మూడు నాలుగు రోజుల్లో నిర్ణయించడానికి ఏ విధంగా పరిహారం యివ్వాలనేది నిర్ణయిస్తామనీ, మంత్రి చెప్పారు.

లేవనింగ్ ఉన్న ప్రాంతాలు గాక సుగరా బోర్డు లాంటివి ప్రాయంగా లేవనింగ్ ఉండాలనే విషయం కూడా ప్రభుత్వానికి తెలియజేస్తామని సంప్రదించారని శ్రీ రామచంద్రారెడ్డి తెలిపారు.

ఈ సంవత్సరం మన రాష్ట్రంలో క్షామ పరిస్థితి వచ్చినది గనుక, కేంద్రం దృష్టి దీనికు వచ్చినదని మంత్రి అన్నారు. కొరత ఉన్నది గాని, ప్రజల్లో ధైర్యం కల్పించాలనీ, కరువు వచ్చింది, కరువు వచ్చింది అని పదిమందికి అంటే పాడనీ, ప్రజల్లో ధైర్యం కలిగించే విధంగా పర్యవేక్షిస్తే కరువును ఎదుర్కొనగలం

(మిగతా 3 వ పేజీలో)

లోక్‌సభకు ఆర్థిక మంత్రి టి. టి. కె. క్షమాపణ

న్యూఢిల్లీ, డిసెంబరు 2: తమ నిర్యుక్త ధర్మ నిర్వహణలో నిర్లక్ష్యం గా ఉన్నట్లు కల్పించినందుకు, సభకు గౌరవం లేకుండా ప్రవర్తించినందుకూ, కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి క్షమాపణలు చెప్పుకున్న తర్వాత లోక్ సభ సభాపతి శ్రీ హనుమంతయ్య, ఆయన పై లేవనెత్తిన సమస్యకు తీర్మానాన్ని త్రోసిపుచ్చారు.

తీర్మానాన్ని ప్రతిపాదించిన శ్రీ హెచ్.వి. దాణి (కమ్యూ) (మధ్యేమార్గం), రెండు సంవత్సరాలు గడిచిపోయినప్పటికీ, బిరోలాలు నెల్లిన సంస్థలకు, అధికారులకు రెటాయించిన బిరోమూలధనం గురించి సమాచారం సభకు తెలియజేయలేదన్నారు. లోకసభ సచివాలయం ఎన్నిసార్లు గుర్తు చేసినా పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి వెంట తరిమినా ఫలితం కనిపించలేదన్నారు.

అందువల్ల సభ నిబంధనలకు, ఉత్తర్వులకు విధేయత లేకుండా ఆర్థికమంత్రి ప్రవర్తించారనీ, సభా హక్కులకు భంగకరంగా అయినా కరంగా ఆయన ప్రవర్తించినట్లు స్పష్టం పిస్తుందనీ, శ్రీ హెచ్.వి.దాణి అన్నారు.

తీర్మానాన్ని త్రోసివేసే ముందు, సభ్యులు కోరిన సమాధానాన్ని, సాధ్యమైనంత త్వరలో తెలియజేయగలమని శ్రీ కృష్ణమాచారి సభకు వాగ్దానం చేశారు. సమాచారం రాబట్టి తామని సభాపతి హామీ యిచ్చారు.

సమాచారం సేకరించటంలో 46 మంత్రిత్వాలు, శాఖల ప్రమేయం ఉన్నదనీ, అందులో ఆయా శాఖల సమాచారం అందజేయవలసి ఉన్నదనీ కేంద్ర ఆర్థికమంత్రి చెప్పారు. ఏమైనా, అనుమతించినట్లయితే, తన దగ్గర ఉన్న సమాచారాన్ని సభలో ప్రవేశపెట్టగలనన్నారు.

నిజంగా తాను ఒక నియమానికి బాధ్యుడై అయినప్పటికీ, ఇతరులకు కూడా లుంటుంలో బాధ్యత ఉన్నదనీ, తామెక్కడో తప్పు విషయం చూడాలం లేదనీ శ్రీ కృష్ణమాచారి చెప్పారు.

క్షామ నివారణకు కేంద్ర సహాయం

ముఖ్యమంత్రి ఆశాభావం: ఎంతకావలసినదీ ఢిల్లీకి తెలియజేస్తున్నామని వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబరు 2:

రాష్ట్రంలోని క్షామ పరిస్థితుల తీవ్రతను గురించి కేంద్రానికి శక్తివంచనలేకుండా రాష్ట్రప్రభుత్వం తెలియజేస్తుందనీ, వర్షాభావం వలన ఉత్పన్నమైన తీవ్రపరిస్థితిని ఎదుర్కొనేందుకు కేంద్రంనుండి ఎంత సహాయం అవసరమో తెలియజేస్తున్నామనీ శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి తెలియజేశారు.

రాష్ట్రంలో నెలకొనివున్న క్షామ పరిస్థితుల దృష్ట్యా యిలా రాష్ట్రంలోనమూనాగా కేంద్రం రాష్ట్రానికి సహాయం చేయగల దనే ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వెలిబుచ్చారు.

ఆంధ్రలో వర్షాభావ పరిస్థితులు లేవని పార్లమెంటులో శ్రీ కృష్ణమాచారి చేసిన ప్రకటనపై శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మరో ఏడుగురు కలిసి ప్రతిపాదించిన సావధాన తీర్మానంపై ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ వర్షాలు లేనివలన ముప్పెట్టడూ ఎదుగని క్షామ పరిస్థితులను రాష్ట్రం ఎదుర్కొంటున్న విషయాన్ని ఎవరూ కాదన లేరని అన్నారు. ఉన్న పరిస్థితిని ఎవరూ కప్పిపెట్టలేరని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ఆంధ్రలో వర్షాభావ పరిస్థితి లేదని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారిగాని శ్రీ సుబ్రహ్మణ్యం గాని పార్లమెంటులో ప్రకటించడానికి వారికి అవకాశం లేదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

రాష్ట్రంలో ఉన్న తీవ్ర స్థితి గురించి కేంద్ర ఆర్థికమంత్రికి తామొక లేఖ వ్రాసినట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వంనుండి నివేదిక అందకముందే బరూకా కేంద్ర ఆర్థికమంత్రి యీ విషయంతో ఒక ప్రకటన చేసిఉండవచ్చు. సెప్టెంబర్ నెలలోనే రాష్ట్రంలోని వర్షాభావ స్థితి గురించి ప్రధానికి జాతీయ అభివృద్ధి మండలికి తెలియజేసినట్లు కూడ ముఖ్యమంత్రి అన్నారు. త్వరలో రాష్ట్రంలోని క్షామ పరిస్థితి గురించి సవివరమైన వివేదిక నొకదానిని పంపటం జరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు.

రాష్ట్రంలో పంటలు విఫలమై పండువు ఏర్పడిన పరిస్థితులను ఎదుర్కొనేందుకే కేంద్రంనుండి అందవలసిన సహాయం రాకుండా ఉండవచ్చునే భావం యిక్కడ సర్వత్రా ఏర్పడిందని అంతకుముందు తమ తీర్మానం పై ప్రసంగిస్తూ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అన్నారు. కేవలం శ్రీ కృష్ణమాచారి మాత్రమే గాక కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం కూడా నిన్ననే పార్లమెంటులో ప్రకటించినట్లు తెలిపారు. ఆంధ్రలో మామూలుగానో లేక కొద్ది తక్కువగానో వర్షాలు కురిశాయనే చెప్పారనీ శ్రీ వావిలాల అన్నారు. కేంద్ర మంత్రులవైఖరి గురించి శ్రీ విశ్వేశ్వరరావు కూడా తమ నిరసన తెలియజేశారు.

—:o:—

రాష్ట్రంలో క్షామ పరిస్థితి నెలకొన్నట్టు ప్రకటించాలి

క్షామ నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని శాసనసభలో పలువురు సభ్యుల విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 2:

ప్రస్తుత పరిస్థితిని అనావృష్టిగా మాత్రమే కాక క్షామ పరిస్థితిగా ప్రభుత్వం గుర్తించి ఈ సమస్యను తగు విధంగా పరిష్కరించాలని నేడు శాసన సభలో పెక్కుమంది సభ్యులు విజ్ఞప్తి చేశారు.

దానిని క్షామ పరిస్థితిగా ప్రకటించేందుకు ప్రభుత్వానికి కరువు నిబంధనలట్టం అడ్డువస్తే దానికి తగునిధంగా సహకరించాలనికూడా వారు కోరారు.

రాష్ట్రంలో అనావృష్టి పరిస్థితిని గురించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానంపై మూడవ రోజు చర్చ జరుగుతుందగా, క్షామనివారణకు శాశ్వత చర్యలు తీసుకోనాలని పెక్కుమంది సభ్యులు కోరారు.

రాష్ట్రంలో ఎనిమిది అడాలుకంటే అక్కువ నంట దిగుబడి వచ్చిన భూములన్నింటినీ తెలియంచి నివారాయిస్తూ ప్రకటన చేయాలని ప్రభుత్వాన్ని శ్రీ భట్టం శ్రీరాము మూర్తి కోరారు.

అధికోత్పత్తి సాధనకై రైతులకు, పంచాయితీలకు ఎక్కువ సౌకర్యాలు కలిగించాలని ఆయన కోరారు. క్షామనివారణ పట్టాన్ని సవరించాలని ఆయన కోరారు.

శ్రీ ఎన్. ప్రసాదిరావు (కమ్యూనిస్టు) మాట్లాడుతూ రాష్ట్రమంతటా రేషనింగ్ ప్రవేశపెట్టాలని కోరారు. క్షామబాధితుల పోరు కార్యక్రమాలలో ఉపయోగించేవిధంగా చేయాలని ఆయన కోరారు.

శ్రీ జి.సి. కొండయ్య (కాం) మాట్లాడుతూ నీటిపారుదల ప్రాజెక్టు నీటివనరుల కింద అడవుల భూమి పోగుకింద్రకు తేవడానికి

(మిగతా 3 వ పేజీలో)

తూర్పుపాకిస్తాన్‌కు నాగవిద్రోహుల ప్రయాణం

లోక్‌సభలో చవాన్ ధృవీకరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 2: తూర్పు పాకిస్తాన్ వెళ్లి, అయుదాయ సైనిక శిక్షణను పొందేటందుకుగాను, ఉత్తర మణిపూర్‌లో నాగ విద్రోహులు సమీకరుంపుతున్నారని, రక్షణ మంత్రి శ్రీ వైబి. చవాన్ నేడు లోక్‌సభలో ధృవీకరించారు.

శ్రీ ఎస్.ఎం. బెనర్జీ ప్రభృతులు ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి బదులు చెబుతూ, వారి ప్రయత్నాలను గురించి భద్రతాదళాలు హెచ్చరికచేయటం జరిగిందని శ్రీ చవాన్ అన్నారు.

న్యూయార్క్ ప్రత్తి మార్కెట్

న్యూయార్క్, డిసెంబర్ 2:

ప్రారంభం ధర	26.50
నిన్నటి ముగింపు ధర	26.50

ఆంధ్రపత్రిక
స్వర్ణోత్సవ సంచిక
గ్రంథాలయ ప్రతి
మీ గ్రంథాలయములందు తప్పక ఉంచి గౌరవించండి
కొద్ది కాపీలుమాత్రమే గలవు వెంటనే ఈ క్రింది చిరునామాకు వ్రాసి కాపీ రిజర్వుచేసుకోండి :
కాపీ వెల రు. 7-50 | పోస్టేజి రు 2 00
7, తంబుచెట్టి వీధి, మద్రాస్—1.
మేనేజరు, ఆంధ్రపత్రిక.

గోల్డన్ బిక్స్ & టైల్స్ కంపెనీ.

నెర్కుండ్రమ్, మద్రాస్-49
ఫోన్: 61646

మీవద్ద సిద్ధముగానున్న స్టాకునుండి
నెం. 1 వెన్నుగాడి, పై కప్పు సీలింగ్
పెంకులు అమ్ముచున్నాము.

డీలర్లకు అమ్మబడు రేట్లు :—
పై కప్పు పెంకులు... 1000 కు 185
(2% పెంకులు సగర్భభర్తి కై ఇవ్వబడును)
వెన్నుగాడి పెంకులు ... 100 కి రు 70
సీలింగు పెంకులు ...1000 కి రు 230
ఆర్డరుతో డబ్బు ముందుగా పంపవలెను.
ఆర్డరు అందినదే పెంకులు పంపెదము.
గమనిక : 1 వ క్లాసు రూఫింగ్ పెంకులు యెన్నికావలసినా డెలివరీయిస్తాం

రేణిగుంట గ్రామపంచాయతి

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడ మేమనగా ప్రభుత్వము వారు 14—9—1950 తేదీన G. O. M. S. 3226 పాలన—ఉత్తర్వులతో రేణిగుంట గ్రామ పంచాయతీ ఏరియాలో కట్టడములకు సంబంధించిన మునిసిపాలిటీ చట్టములోని సెక్షనులు, టవున్ ప్లానింగ్ చట్టములోని నిబంధనలు అన్వయింప చేయునట్లు.

1. ఇండ్లు కట్టుటకు నిర్దేశింపబడిన స్థలములు, వారికి సంబంధించిన యజమానులచే మొట్టమొదట లేఅవుట్ (Layouts) తయారుచేసి రేణిగుంట గ్రామ పంచాయతి టవున్ ప్లానింగ్ డైరెక్టరు వారిచే ఆమోదము పొందవలెను. అట్లు ఆమోదించబడిన స్థలములు మాత్రమే ఇండ్ల స్థలములకు విక్రయించవలెను. లేఅవుట్‌నందు చూపబడి నిర్మించిన రోడ్లులను, అందులో ప్రత్యేకించిన పబ్లిక్, రిజర్వుడు స్థలములను పంచాయతీవారి యాజమాన్యమునకు అధికార పూర్వకముగా రిజిష్టరు చేసి స్వాధీనము చేయవలెను. పై విధముగా ఇండ్ల జాగాను లేఅవుట్ ఆమోదము పొందక తిరస్కారముగా రోడ్లు నిర్మించక నదరు జాగానను విక్రయించెడి యజమాని ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీ అక్టు సెక్షన్ 184, 185, 333 షెడ్యూలు 6, 7, నమునరించి అట్టి నేరమునకు జరిమానాకు బాధ్యుడగును. తాంజారు కాబట్టి లేఅవుట్ ప్రకారము అందలి స్థలములను విక్రయించుటకు, కొనుట నేరమగును. అట్టి స్థలములో అనుమతి పొందక నిర్మించబడ్డ గృహ యాజమానులు కూడ కష్ట, నష్టములకు బాధ్యులగుదురు. అట్టి యజమాని అపరాధియై ప్రాసిక్యూషన్ చేయబడును. మరియు అటువంటి గృహనిర్మాణములకు అనుమతి మంజూరుకాక, రోడ్లు శైట్లు వగైరా పౌకర్యములు దుర్లభమగును. అట్టి గృహ యాజమానులు కూడ కష్ట, నష్టములకు బాధ్యులగుదురు. అట్టి యజమాని అపరాధియై ప్రాసిక్యూషన్ చేయబడును. మరియు అటువంటి గృహనిర్మాణములకు అనుమతి మంజూరుకాక, రోడ్లు శైట్లు వగైరా పౌకర్యములు దుర్లభమగును. అట్టి స్థలములో నివసించు వారికి స్వయముగా గాని లేకనునియార్డరువ్రాయగా గాని చెల్లించిపొందిన పక్షమున మరియు ఈ క్రింది సంతకపుదారు ఆఫీసునందు పై పనికి సంబంధించిన బెందరు దాఖలుపుస్తకము, షరతులు వగైరా వివరములతో సహా పొందవచ్చును.

ఇంజినీర్-ఇన్-చీఫ్,
డి. బి. కె. రైల్వే ప్రాజెక్టులు, బొబ్బిలి.
నిశాఖపట్నం జిల్లా.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

(ప్రకటన నెం. (39) 1965-66

ఆంధ్రప్రదేశ్ బాయిలర్ సర్టిఫికేషన్ ఆఫ్ బాయిలర్స్ అండ్ ఫ్రెషర్ వెస్సెల్స్ ఉద్యోగములకు సరియైన రెక్రూట్ మెంటు ద్వారా, రెండు ఖాళీలలో నియమించ బడుటకు 30—12—1965 తేదీ సా. 5—00 గంటలవరకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

అర్హతలు: (i) ఇంజినీరుగా మొదటి కేటగిరి బోర్డు అప్రూవ్డ్ కాంపిటెన్సీ సర్టిఫికేటు లేక బి. ఇ. (మెకానికల్ ఇంజినీరింగ్) లేక బి. ఎస్.సి. (మెకానికల్ ఇంజినీరింగ్) డిగ్రీని యూనివర్సిటీ (గ్రాంట్) కమిషన్ వారు గుర్తించిన యూనివర్సిటీ నుండి లేక ఇన్‌స్టిట్యూషన్‌నుండి పొందియుండవలెను. లేక దీనికి సమానమైన యోగ్యత (ఇండియా లేక విదేశము) డిగ్రీ పొందియుండవలెను. మరియు (ii) డిజైను, నిర్మాణము, మరమత్తు, క్రమస్థితిలో నుంచు పనుల యందు ఇంజనీరుగా పనిచేసిన అనుభవము మరియు కనీసము 2 యేండ్ల కాలము స్టీమ్ ఇంజనులు మరియు బాయిలర్ల పనియందు అనుభవము.

వయస్సు: 1—7—1965 నాటి 25 కు పైన 35 యేండ్లకు లోపు ఉండవలెను. నయా పరిమితిలో సడలింపులు పొందగల వ్యక్తుల వర్గముల వివరములు కమిషన్‌వారు జారీచేయు "అభ్యర్థులకు సలహాలు వగైరా" యందు చూడవలెను.

ఫీజు: చెల్లించవలసిన ఫీజు రు. 15. యుద్ధములో పని చేసినవారు (వి. ఎస్. ఎ. యందు పనిచేసినవారితో సహా), మరియు ఆంధ్రప్రదేశ్‌నందలి షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలఅభ్యర్థులు,ఎఫ్సీ ప్రాంతములోని అనిమివాసుల తెగలకు చెందినవారు ఈ ఫీజు చెల్లించనక్కరలేదు.

జీతముస్కేలు: రు. 375— 25— 500— 30— 800.

దరఖాస్తు ఫారములను మరియు పూర్తి సమాచారమును సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, హైదరాబాద్ వారికి పై ఉద్యోగములకు లేదా మరియు ప్రధాన పాంబాయలు పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారికి చెల్లించబడినట్లు రు. 1 విలువగల స్టాంపు అంటించిన పోస్టల్ అడ్డరసును స్వంత అడ్రసు వ్రాసి 0—25 పైసలు స్టాంపు అంటించిన 25 CM X 10 CM కవరుద్వారా పంపవలెను. సరియైన పద్ధతిలో పూర్తి అభ్యర్థనలు గమనించబడవు.

రేణిగుంట గ్రామపంచాయతి

రేణిగుంట
30.11.65

కార్యనిర్వాహకాధికారి,
రేణిగుంట గ్రామపంచాయతి.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

టెండరు నోటీసు

ఈ కింద తెలుపబడిన పనిస్థలాన్ని దస్తావేజులు పెంచిన "అసిఉన్నదనట్టుగా"(As is where is) కొనుగోలు చేయుటకు సీలువేసిన టెండర్లు ఈ క్రింది పేర్కొనబడిన తేదీ—12—65 లోపు మధ్యాహ్నం 12—00 గం. లకు అందుకోబడి అదే రోజు మధ్యాహ్నం 2—00 గం.లకు పాటలెత్తిన టెండరర్ల సమక్షమున తెరవబడును.

సదరు దస్తావేజులు హోమ్మార్కెట్‌స్టోర్స్‌వద్ద (సదా. రాజమండ్రి) అట్టి పనిరోజులలో ఉదయం 8 గం.ల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకు పరిశీలించబడ్డాయి. ఈ క్రింద 4వ కాలంలో జాబితాలోని టెండరు దిపాజిటును "టెండరు పత్రములో" తెలిపిన నిబంధన ప్రకారము చెల్లించవలయును.

క్ర. నెం.	వివరములు	పరిమాణము	ఉదాహరణ
1.	2.	3.	4.
1	మీటర్ ఇంజనుల విడిభాగములు	పెట్యాలు (ప్రతి రకము)	రు. 4,100/-

టెండరు పెట్యాలు కావలసినవారు రు. 5—10 లను (వాపసు చేయబడని) చెల్లించి కార్యనిర్వాహక ఇంజినీరు (ఎలక్ట్రికల్ ఇంజినీర్, లైసెన్సెస్, రాజమండ్రి) కి చెందునట్లు స్టేట్‌బ్యాంక్‌లో ఇండియా లేక మరియు పెట్యాలు బ్యాంక్‌లోగాని రాజమండ్రిలో చెల్లించబడునట్లు డ్రా చేసి ఈక్రింది సంతకపుదారునికి వారు 22—12—65 లోపలకు పంపవలెను.

టెండరుపెట్టు ఖరీదుగల పనివర్తులు, చెక్కులు లేక మరియు విధముగా చెల్లింపులు కలిగించబడును. ఈ రుసుమును ఎట్టి పరిస్థితులలోను తిరిగి అప్పజెబడదు. ఏ కారణము మీదనయినా ఏ టెండరును గాని లేక అన్నింటిని నిరాకరించుటకు ఈ క్రింది సంతకపు దారునికు కలదు.

110, డాబాగార్డన్స్,
తా : 'VIDYUTSAKHA
: 3307.

(సం) టి ఎల్ స్వామి,
సూపరింటెండింగ్ ఇంజినీర్,
అమలాపురం, విశాఖపట్నం-4.

డి. బి. కె. రైల్వే ప్రాజెక్టుల

టెండరు నోటీసు

నెం. BR/KB/14 తేది 24-11-65

కోరాపుట్ నుమ్మమందలి ఏరోఇంజన్ ఫ్యాక్టరీ సైడింగ్‌యొక్క ఈస్ట్ బెంచ్ సైడింగ్ మరియు ఈస్ట్ బెంచ్‌ఫ్యాక్టరీ ఏరియా, మెయిన్ ఫ్యాక్టరీయొక్క లోపలి భాగములో పట్టి పనులు, పంచెన - కట్టుట, మరియు అనేక ఇతర పనులకుగాను పనులు ఏయుటకు గాను లోపలమూసిన సంప్రదాయ కాంట్రాక్టర్ల వద్దనుండి సీల్డ్ టెండర్లు సీలువేసిన టెండర్లను కాంట్రాక్టు టెండర్, డి. బి. కె. రైల్వేప్రాజెక్టులు, బొబ్బిలి వారి పి. ఒ. విశాఖపట్నం జిల్లా (ఆ. పి.) వారిచే కోరబడుచున్నవి. టెండరుతో కూడా ధరావతుగా రు. 6,800/— సెక్యూరిటీ డిపాజిట్ క్రింద రు. 1,700/— చెల్లించవలెను. 31—12—65 తేది మధ్యాహ్నం 3—00 గంటలవరకు టెండర్లు అందుకొనబడును. అదే దినము మధ్యాహ్నము 3—30 గంటలకు ఈ క్రింది సంతకపుదారు ఆఫీసులో టెండర్లు తెరువబడును. 30—12—65 తేదీన సా. 5—00 గంటలవరకు పనిదినములలో యేవైనను రోజుగా రు. 5/—(అయిదు రూపాయలు మాత్రము) "తిరుగుబడు రాని" డబ్బు టెండర్ క్యాషియర్, డి. బి. కె. రైల్వే ప్రాజెక్టులు, వారైరు వారికి స్వయముగా గాని లేకనునియార్డరుద్వారాగాని చెల్లించిపొందిన పక్షమున దాఖలుపరచి ఈ క్రింది సంతకపుదారు ఆఫీసునుండి పై పనికి సంబంధించిన టెండరు దాఖలుపుస్తకము, షరతులు వగైరా వివరములతో సహా పొందవచ్చును.

ఇంజినీర్-ఇన్-చీఫ్,
డి. బి. కె. రైల్వేప్రాజెక్టులు, బొబ్బిలి.
నిశాఖపట్నం జిల్లా.

పార్లమెంటులో మంత్రులుచేసిన హామీల అమలులో జాప్యం

లోక్‌సభలో పలువురు సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 1 : పార్లమెంటులో యిచ్చిన హామీలను సాధ్యమైనంత కాలపరిమితిలో పూర్తి చేయక పోతే ఆ మంత్రిత్వ శాఖలను 'దివాలు'గా పేర్కొనడం జరుగుతుందని నేడు లోక్ సభలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా ప్రకటించారు.

"మనకి 1962 నాడు చేసిన హామీలలో సుమారు వంద హామీలను మంత్రులు సభలో చేసి వాటిమీద నిర్ణయం పూర్తి చేయలేదని" శ్రీయుతులు బొర్డీ, కామత్‌లతో సహా పలువురు సభ్యులు నిన్నటి ప్రశ్నించిన మీదట పై ప్రకటన జరిగింది.

సభాపతి "సభా హక్కుల విషయంలో సభలు 'దగా' జరగకుండా చూడాలని" శ్రీ కామత్ కోరారు.

ప్రధాని, విదేశాంక మంత్రుల పర్యటన విషయంలో ఖర్చైన విదేశీమారక ద్రవ్యం పై వివరాలు అడుగుతున్నప్పుడు, వాటిని సేకరించడం జరుగుతున్నదనే సమాధానం వస్తున్నది. "బదులేమీ లేదా ప్రశ్నకు జవాబు చెప్పడం అంత సులభసాధ్యం కదేమో"నని శ్రీయుతులు బొర్డీ, కామత్‌లు అన్నారు.

శ్రీ బొర్డీ సభకు మంత్రులు యిచ్చిన రెండు తప్పు సమాచారాలను పేర్కొన్నారు.

అందుమీదట శ్రీ సత్యనారాయణ సిన్హా సభయొక్క ఆందోళన తమకు అర్థమైనదని, అయితే గత ఆగస్టు దాకా చేసిన హామీలలో 88 శాతం అమలు జరిగాయన్నది కూడా గుర్తించాలని కోరారు.

పోతే విదేశీమారక ద్రవ్యం ఖర్చు పంపతి ఆయా మంత్రులకు వ్రాశామని, సంబంధిత ఈ విషయంలో మితిమీరిన తొందర పడుతున్నామని త్వరలోనే ఆ వివరాలు చెప్పగలమని, శ్రీ సత్యనారాయణ సిన్హా హామీ ఇచ్చారు.

ఈ సందర్భంలో సభాపతి హాకుమ్‌సింగ్ "చాలా హామీలు చాలాకాలంగా ఉండిపోయాయని, కనీసం సంజాయిషీ లాంటిదైనా వీటి పైన యివ్వాలని" అన్నారు.

దానిపై శ్రీ సత్యనారాయణ సిన్హా యిలా అన్నారు: "ఈ హామీలకు చెందిన వాటిలో కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు, కొన్ని ప్రభుత్వ సంస్థలకు చెందినవి. "ఎన్నిసార్లు ఈ శీర్షికలు సంపినా కొన్నిసందర్భాల్లో వారు సహకారాలు సంపకపోతే ఏమి చేయాలో తెలియుటంలేదని, 'రాష్ట్ర ప్రభుత్వాల మీద పార్లమెంటు ఎలాంటి చర్యా తీసుకోలేదని" శ్రీ సిన్హా పేర్కొనారు.

క్రీడారంగం

ఆంధ్రప్రదేశ్ సైక్లింగ్ పోటీలు

జనవరి రెండవ వారంలో నిర్వహణ

హైదరాబాదు, డిసెంబరు 2 : ఆంధ్రప్రదేశ్ వార్షిక సైకిలింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు 1966 జనవరి రెండవ వారంలో జరుగుతాయని రాష్ట్ర సైకిలింగ్ అసోసియేషన్ కార్యదర్శి నిన్న ఇక్కడ ప్రకటించారు. సీనియర్లకు, జూనియర్లకు వేర్వేరుగా ఈ పోటీలు ఉంటాయి.

బెంగుళూరులో జరిగే జాతీయ సైకిల్ పందెములో పాల్గొనే ఆంధ్రజట్టు సరాసరి స్థానాలు పోటీల సమయంలో ఎన్నిక చేస్తారు.

బందరులో బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

బందరు, డిసెంబరు 2 : 11వ ఆంధ్ర బాల్ బ్యాడ్మింటన్ స్టేటు ఛాంపియన్‌షిప్పు పోటీలు నేటి ఉదయం ఇక్కడి ఫైర్‌స్టేషను ఆవరణలో ప్రారంభమయినాయి.

ఈ పోటీల్లో పాల్గొంటున్న టీములు మొత్తం 40 ఉన్నాయి. 10 బాలుర జట్లు, 2 స్త్రీల జట్లు, 28 పెద్దల జట్లు (మద్రాసు—ఆంధ్రాకు చెందినవి) పోటీల్లో పాల్గొంటున్నాయి.

ఫైనల్స్ 4వ తేది శనివారం ప్రారంభిస్తారు.

సెకండరీ పాఠశాలల బాలికల క్రీడోత్సవాలు

బందరు, డిసెంబరు 2 : కృష్ణా జిల్లా సెకండరీ పాఠశాలల క్రీడా సంఘం యాజమాన్యాన గరల్సు జోనల్ క్రీడోత్సవాలు ఇక్కడి సెయింట్ మేరీ విద్యా సంస్థ ఆవరణలో నేడు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ చక్రధరరావు ప్రారంభోత్సవం జరిపారు. జిల్లాలోని 21 పాఠశాలలకు చెందిన క్రీడా బృందాలు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయి.

మరొక జోను పోటీలు బాలికలకు, పటమట హైస్కూల్లులో నిర్వహించ బడుతాయి.

ఫైనల్స్ బందరులో జరుగుతాయి.

(వ్య. వి)

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, డిసెంబర్ 2 : కె. జయప్రకాశ్‌రావు అండ్ కంపెనీ ఉస్మాన్‌గంజ్ హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు
2. పచ్చ జొన్నలు
3. పచ్చ జొన్నలు

4. పసుపు	100—138
5. కందులు	90—92
6. ఎర్రకందులు (చిన్నవి)	80—82
7. పెసలు	90—93
8. మినుములు	75—83
9. అలసలు	
10. శనగలు	145—155
11. ఉలవలు	65—68
12. బెల్లము	42—45
13. మిర్చి	260—340
14. చింతపండు	135—240
15. ఉల్లిగడ్డ	25—30
16. గోధుమలు	130—140
17. ఎర్ర గోధుమలు	105—110
18. మక్క గోధుమలు	115—120
19. జనుములు	103—106
20. నువ్వులు	160—190
21. ఇరాలి పసుపు చిన్నది.	131—133
22. ఇరాలిపసుపు పెద్దది	160—163
23. ఆముదాలు	100—105
24. ప్రత్తి గింజల	68—71
25. సుంటకాయి	
26. పెద్ద కందిపప్పు	124—128
27. చిన్న కంది పప్పు	110—118
28. పెసపప్పు	95—103
29. పెసరపప్పు	115—119
30. శనగపప్పు	
31. పరిశనగపప్పు	100—122
32. అలసపప్పు	
33. బియ్యాలు	160—285
34. ఇరాలికారు	105—115

వెండి మార్కెట్

హైదరాబాద్, డిసెంబర్ 2 : పమ్రదాల రాధువులగారి చంద్రయ్య, వెండి బంగారం, నగలు, సిద్ధియాంజర్ బజార్, హైదరాబాద్, ఫోన్ నెంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 308—00
2. వెండి 10 గ్రాములు రు. 3—15

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, డిసెంబర్ 2 :

వెండి కిలోగ్రాం	రు. 315—00
వెండి చిల్లరధర 10 గ్రాములు	రు. 3—20

వేరుశనగనూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా 100కిలో గ్రాములు కెడి	రు. 335—00

వేరుశనగకాయలు

బోల్డు పిడిరియర్ కొడై ఏటాటి 80 కిలోగ్రాములు	రు. 123—00

ఆముదం

100 కిలోగ్రాములు పిరుపట్నాలు	రు. 280—00

కొబ్బరినూనె

స్పాట్ ఎం. ఎస్	రు. 94—50
తలోస్	రు. 93—50
రాజా	రు. 93—50

వేరుశెనగపిండి

72 కిలోల బస్తా	రు. 28—25

లోక్‌సభ - విజయా హత్యాన్మరణం

(1 వ పేజీ తరువాయి)

నుంచి 47 వరకు శాసన సభ్యులుగాను, 1937 లో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంలో న్యాయశాఖా మంత్రిగాను ఆయన పని చేశారు.

విజ్జీకి అమితంగా యిష్టమైనటువంటి క్రికెట్ ప్రధానమైనది. భారతదేశంలో క్రికెట్ ఆట అభివృద్ధికి ఆయన అవిరళమైన కృషి చేశారు.

ఆరంభ దశలో విదేశాలలో పర్యటించిన భారత క్రికెట్ జట్టుకు ఆయన కేప్టెన్‌గా కూడా వ్యవహరించారు. క్రికెట్ ఇన్నింగ్సు సమయంలో ప్రత్యక్ష వ్యాఖ్యానం చేయడంలో ఆయనకు ఆయన సాటి. అలాగే పార్లమెంటులో ప్రసంగాలు చేసేసమయంలో కూడా 'క్రికెట్ పరిభాషలోనే మాట్లాడేవారు. అఖిలభారత క్రీడాసంఘానికి డాక్టర్ విజయ ఉపాధ్యక్షులు. వేటాడడం విజ్జీకి మరొక హాబీ ఆయన ఇప్పటికి 350 పులులను వేటాడారు.

డాక్టర్ విజయ పార్లమెంట్‌లో ఇంత వరకు ఒకే ఒకసారి సంచలనం తీసుకొని వచ్చారు. ఢిల్లీ కొళాయిలో నీరు ఎంత అపరిశుభ్రంగా ఉంటోందో మీరెప్పుడూ ఒక కొళాయిలోనుంచి వచ్చిన తేనెను, ఆ కొళాయి నీటితోపాటు పార్లమెంటు వారికి చూపించడంతో సభలోనివారు అంతా చకితులయ్యారు.

డాక్టర్ విజయ హృద్రోగంతో మరణించినట్లు వైద్యులు ప్రకటించారు.

ప్రధాని శాస్త్రి ప్రభృతుల సంతాపం

విజయనగరం మహారాజకుమార్ మృతికి సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఒక సందేశాన్ని పంపించారు.

భారత మాజీ టెస్ట్ క్రికెట్ ఆటగాడు విజయ్‌మర్చంట్, క్రికెట్ కంట్రోలుబోర్డు కార్యదర్శి శ్రీ శ్రీరామన్, మాజీ టెస్ట్ క్రికెట్ ఆటగాడు విజయ హజారే ప్రభృతులు కూడా సంతాపాలను వ్యక్తం చేశారు.

లోక్‌సభ సంతాపం

విజయనగరం మహారాజకుమార్ డాక్టర్ విజయానంద మృతికి సంతాప సూచకంగా లోక్ సభలో నేడు రెండు నిముషాల పేపు నిలబడి నివుసం పాటించారు.

సభాపతి శ్రీ పలసుంసింగ్, పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ నాథ్‌పాయ్, స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ కపూర్‌సింగ్, ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఎల్. ఎస్. సింఘ్వీ, జనసంఘం సభ్యుడు శ్రీ పెచ్. సి. కచ్వాయ్ ప్రభృతులు 'విజ్జీ' గుణగణాలను గురించి మాట్లాడారు.

విజయవాడలో ఇద్దరి అరెస్టు

విజయవాడ, డిసెంబరు 2 : క్వింటాల్ రు 67 లకు అమ్మాల్సిన అక్కుర్ల బియ్యం రు 75 లకు అమ్మినందుకు విజయవాడలోని కృష్ణలంకలో ఒక బియ్యం దుకాణదారుని, అతని సహకారిని ప్రత్యేక సి. ఐ. డి. (ఫుడ్ రిలీఫ్) దళ పోలీసు ఇన్‌స్పెక్టరు (వాల్టేర్ జోన్, విజయవాడ) శ్రీ పి. పూర్ణచంద్రరావు అరెస్టు చేశారు. బియ్యం ధరల కంట్రోలు ఆర్డరు, అపర ధాన్యాల వ్యాపార లైసెన్సు ఆర్డరు నిబంధనల క్రింద వారిపైన కేసు రిజిస్టరు చేశారు. విజయవాడ 3వ టౌను పోలీసు అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

** ఆకాశవాణి **

[తెలుగులో వార్తలు :
ఉ॥ 7; మ॥ 1.50: సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు: ఉ॥8;
మ॥ 1.30: సా॥ 6; రా॥ 9.]

శనివారం; డిశెంబరు 4

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తిరంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 సంగీత శిక్ష 7.30 పి. చెంచ్చు 7.45 సుగంధగీత్ 8.15 పంతీర్థనం 8.30 విజయవాడ వలె 11.45 ఉన్నత పాఠశాలకు.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 తరుణభారతి 2.00 సుగంధగీత్ 2.20 చహల్ పహల్ 3.30 బాలానందం.

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 విజయవాడ వలె 6.15 ప్రాంతీయ వార్తలు 6.30 వ్యవసాయిక విషయాలు 7.15 దీక్ష, ధరలు 7.45 నాటిక 8.00 కావ్యగాన్ 8.10 సుగంధ, సంగీత్ 8.45 బ్యాత్సా భోజే 9.30 అ. భా. కార్యక్రమము 11.05 జనగణమన.

హైదరాబాద్-బి

కడప (265.5 మీటర్లు)
విశాఖపట్నం (322.6 మీటర్లు)

సా. 5.30 నుండి రా. 9.30 వరకు

ఉ. 6.30 ఎ వలె 8.00 ఎ వలె.
మ. 11.45 పి. చెల్లప్ప 12.30 ఎ వలె 2.10 లలిత సంగీతం 2.30 వీణ.
సా. 6.30 ఎ వలె 7.15 ఎ వలె 8.00 వేణువు 9.30 ఎ వలె 11.05 జనగణమన

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తిరంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 సంగీత శిక్షణ 7.30 పాంచెల్లి 8.30 వయోలిన్.
మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 తరుణభారతి.
సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 లలిత సంగీతం 6.05 పద్య పఠనము 6.15 ప్రాంతీయ వార్తలు 6.30 వ్యవసాయిక విషయాలు 7.15 విశేషాలు 7.30 వార్తావిశ్లేషణ 7.40 పల్లెపాట 7.45 "దాసీ కొడుకు" 8.00 కల్పలత 8.46 లలిత సంగీతం 9.30 అ. భా. సం. కార్యక్రమము 11.05 జనగణమన.

మద్రాస్-ఎ

(416.7 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.05 సీతా సుప్రభాతం 6.45 తుదిస్పీడుగల్ 7.00 సీత 7.15 తి.వా. 7.30 శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం 8.15 సేలం ఎస్. జలపతిక్షేత్ర 9.15 చిత్రగానం 9.45 మధుర సంగీతం 10.00 సీతా సుప్రభాతం 10.30 విశిష్ట భారతి రిలే 11.55 ప్రాంతీయ శేషుడిగల్

మ. 12.00 వేదవల్లి జగన్నాథన్ 12.30 శ్యామాశాస్త్రి కృతులు 1.40 వాద్యగోష్ఠి 1.50 గీతమంజరి 2.00 త.వా. 2.10 వేణువు 2.40 హరి అచ్యుతరామశాస్త్రి 3.10 ఎన్. ప్రేమ.

సా. 5.30 పిల్లలకు 5.00 వివిధభారతి రిలే 5.30 వేణువు 6.05 ప్రాంతీయ శేరుడిగల్ 6.20 సంగీతమంజరి 6.45 పాడుతీడై 7.00 చిత్రగానం 7.15 త.వా. 7.30 వ్యవసాయదారులకు 8.00 శాస్త్రపాట పాట 8.05 పాడుకుందామా 8.15 ఎయిర్ 9.15 చిత్రగానం 9.30 అ. భా. సం. కార్యక్రమము 1.10 నాటిక 12.00 జనగణమన.

మద్రాస్-బి

(211.3 మీటర్లు)

ఉ. 6.30 వందేమాతరం 6.45 ఎ వలె 7.15 సంగీత మంజరి 7.30 ఎ వలె
మ. 1.00 పాశ్చాత్య సంగీతం 2.00 మధుర గీతం.
సా. 5.30 పాశ్చాత్య సంగీతం 6.05 ఎ వలె 6.20 స్థానిక ప్రకటనలు 6.40 హరి అచ్యుతరామశాస్త్రి 7.15 చిత్రగానం 7.10 గీతమాలిక 8.15 పెల్లెస్టెల్ 9.30 పాశ్చాత్య సంగీతం 11.05 జనగణమన.

రెవిన్యూబోర్డు రద్దు

(1 వ పేజీ తరువాయి)

పర్చాలు చేయుచున్న సంబంధిత అధికారులు, ఇతర శాఖల అధికారులు వలనే శాఖాధికారులుగా వ్యవహరిస్తారు. రెవిన్యూ బోర్డు పని రద్దు కార్యక్రమాన్ని నిర్వహించవలసి ఉన్న కార్యక్రమాలపాలు విషయంలో అప్పు మిగతా అన్ని విషయాల లోనూ వీరు ఇతర శాఖాధికారులకు సమర్థులే అవరిపారు వ్యవహరిస్తారు. ఈ కమిషనర్లకు ఇప్పటి జిల్లాలో ఒక్కొక్కరికి ఒక సెక్రటేరియట్ ఉండవలసిన లేదు. మేము తలపెట్టిన పద్ధతిలో సీనియర్ అధికారులతో కూడిన ప్రత్యేక సెక్రటేరియట్ అవసరం ఉండవలసిన, అంటే రెవిన్యూ బోర్డును రద్దుచేసి, దాని స్థానే శాఖాధికారులను ఏర్పాటు చేయడమనేది చాలా ఖర్చుతో కూడిన వ్యవహారమని మేము భావించటం లేదు.

రెవిన్యూబోర్డు ప్రస్తుతం నిర్వహిస్తున్న మరొక ముఖ్యమైన పని కలెక్టర్ల కార్యాలయాల తనిఖీ. ఈ కార్యక్రమం నిర్వహణను ఏర్పాటు చేయాలి. ఒక్క కమిషనర్ రాష్ట్రంలోని 20 జిల్లాలలోనూ ఈ పని చేయటం సాధ్యం కాక పోవచ్చు. అందువల్ల పౌర సరఫరాల కమిషనర్ వలె ప్రతి కమిషనర్ నిర్ణీత కార్యక్రమానుసారం కలెక్టర్ కార్యాలయాల తనిఖీ పూర్తిచేయవచ్చు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెవిన్యూ శాఖతో ఈ కార్యక్రమాన్ని ముందుగా నిర్ణయించవచ్చు. ఇంతకుముందుగానే సూచించినట్లు, గ్రామస్థ పద్ధతులు నిభాగంవారు కూడా అప్పుడప్పుడు ఈ తనిఖీ పూర్తిచేయవచ్చు.

1806 చట్టంలోని ఒకటవ నిబంధనను, రెవిన్యూబోర్డు విధులకు సంబంధించి హైదరాబాద్ రాష్ట్రం 1949 లో చేసిన 9 వ చట్టాన్ని తగు విధంగా సవరించి, ప్రస్తుతం రెవిన్యూ బోర్డును అప్పగించిన కార్యకలాపాల నిర్వహణకై ప్రభుత్వం ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేసే వరకూ బోర్డు ప్రత్యేక ప్రతిపత్తిని కొనసాగించవచ్చునని మేము సూచిస్తున్నాం. అయితే ఇందులు ఇప్పటి రెవిన్యూ బోర్డును యథాతథంగా ఉంచక, మేము ఇంతకు మునుపే సూచించినట్లు శాఖల అధిపతులను ఏర్పాట్లు చెయ్యాలి. వారిలో ఇద్దరికి రెవిన్యూబోర్డు సభ్యులని పేరు పెట్టి రెవిన్యూ శాఖలో వారికి ఎస్ అసీషియా సెక్రెటేరియేట్ హోదా ఇవ్వాలి. మా తనిఖీర్సులు 6 వ అనుబంధంలోని 4 వ చార్టులో వివరించాం. ఈ ఇద్దరు సభ్యులు బోర్డుగా ఏర్పడి, వివిధ చట్టాల క్రింద బోర్డు నిర్వహించవలసి ఉన్న కార్యకలాపాలను నిర్వహిస్తారు. చట్టం సవరించబడే వరకూ (ఈ పని శీఘ్రంగా జరగాలని మేము సూచిస్తున్నాం.) ఇప్పుడున్న రూపంలో బోర్డును రద్దుచెయ్యాలని, రెవిన్యూ విషయాలకు సంబంధించిన పనిని, మిగతా శాఖలలో వలె శిస్తు కమిషనర్, వాణిజ్యపన్నుల కమిషనర్ వంటి శాఖాధిపతులు నిర్వహించాలని మేము సిఫార్సు చేస్తున్నాం.

"ఇప్పటి చట్టాలను, రాష్ట్ర పరిపాలనా వ్యవస్థలో రెవిన్యూ బోర్డుకుగల ప్రత్యేక ప్రతిపత్తిని దృష్టిలో ఉంచుకుని ఇంతకు మునుపు పేరొంటి ఉన్న ప్రతిపాదనలు చేశాం.

ప్రతి కార్యక్రమానికి సంబంధించి, అధికారవర్గంలో, ఆ వర్గం కార్యకలాపాలన్నిటికీ బాధ్యత వహించే వారు ఒకరు ఉండాలి. ఫలితాలను గూర్చి ఆ అధికారినే సంజాయిషీ కోరాలి.

మంత్రి క్రింద ఉంటూ, అత్యున్నతస్థాయిలో పని చేసే ప్రభుత్వ కార్యదర్శి ఈ బాధ్యతను నిర్వహించాలి. ఆయన కేవలం ఆయా శాఖల అధిపతులు సంపే అంశాలపై నిర్ణయాలు చేయటం లేదా చేయించటంతో సంతృప్తి పొందక

ఏడు రాష్ట్రాలలో విద్యుచ్ఛక్తి కోత

లోక్ సభలో మంత్రి కె. ఎల్. రావు ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 1 : ఆంధ్ర ప్రదేశ్‌తోసహా ఏడు రాష్ట్రాలలో విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడినందున వాడకంపై కోత విధించటం జరిగిందని కేంద్ర మంత్రి డాక్టర్ కె.ఎల్. రావు నేడు రాజ్యసభలో పేర్కొన్నారు.

ఈ ఏడు రాష్ట్రాలలో విధించిన కోత 15 నుంచి 25 శాతంవరకు ఉన్నదని ఆయన వివరించారు. అయితే ఈ రాష్ట్రాలలో వ్యవసాయదారులకు సరఫరాచేసే విద్యుచ్ఛక్తికిమాత్రం ఈ కోత వర్తింపచేయటం లేదు.

బొగ్గు రవాణాకు నిర్బంధించిన పెంక్ నౌకల వినియోగం

భారతప్రభుత్వ నిర్ణయం

బొంబాయి, డిసెంబరు 1 : భారతీయ రేవులలో నిర్బంధించబడిన మూడుపాకిస్తాన్ నౌకలను వినియోగంలోకి తీసుకురావాలని భారతప్రభుత్వం నిశ్చయించిందని, భారతీయ రేవు కార్మికుల సమాఖ్య శ్రీ ఎస్.ఆర్. కుల కర్ణి చెప్పారు.

తీరప్రాంతాలలో బొగ్గును రవాణా చేయటానికి వాటిని వినియోగిస్తారని ఆయన అన్నారు.

కరాచీ రేవులో నిర్బంధించబడిన భారత ప్రయాణ నౌక పరిస్థితికి రంగులువేసి 'రజియా' అని నామకరణంచేయటం జరిగిందనీ, పాకిస్తాన్ ఆ నౌకను వినియోగంలోకి తెస్తున్నదని ఆయన చెప్పారు. అందువల్ల, పాక్ నౌకలను భారత్ వినియోగంలోకి తేవటం సహజమేనన్నారు.

మూడు ద్రవ్య వినియోగం బిల్లులు

రాష్ట్ర శాసనసభ - మోదం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 30—ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ నేడు మూడు ద్రవ్య వినియోగం బిల్లులను (3) (4) (5)అనా దించింది.

ఈ మూడు బిల్లులను ఆర్థిక మంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డిగారు ప్రవేశపెట్టారు.

అధ్యక్షత స్థానంలో ఉప సభాపతి వాసుదేవ నాయక్ వున్నారు.

బిల్లులపై జరిగిన చర్చలో పలుగురు ప్రతిపక్ష సభ్యులు పాల్గొన్నారు.

చర్చకు ఆర్థిక మంత్రి సమాధానమిస్తూ ఈ ఏడాది వృద్ధాప్య భత్యాల క్రింద 60 లక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నామన్నారు. ఈ భత్యాలను సక్రమంగా చెల్లించడానికి చర్యలు తీసుకొంటున్నామన్నారు.

స్వర్ణకారులు వర్తకులను స్థాపించడానికి ప్రభుత్వం లైసెన్సులను యిస్తున్నదని ఆయన చెప్పారు.

వంశధార ప్రాజెక్టు నాల్గవ ప్రణాళిక ముసాయిదాలో చేర్చారని, అందువల్ల దానిని గురించి తానే మీ యిప్పుడు చెప్పలేనని ఆయన అన్నారు.

వెనుకబడిన తరగతుల వారి జాబితాను ప్రభుత్వం పరిశీలిస్తోందని, వారికి అన్ని విధాలా సహాయం అందజేస్తామని ఆయన హామీ నిచ్చారు.

ప్రస్తుత ఆత్యవసర పరిస్థితి మూలంగా కొన్ని శాఖలలో కోతలు విధించటం తప్పని సరి అవుతుందని ఆయన చెప్పారు.

అదనపుశిస్తు చట్టానికి సంబంధించి, హైకోర్టు తీర్పును ప్రభుత్వం ఉల్లంఘిస్తున్నదంటూ వచ్చిన విమర్శ తమకు అంత బలమైనదిగా కనిపించటంలేదని చెబుతూ, బాధితులు సుప్రీమ్‌కోర్టుకు వెళ్లడమున్నదని మామూలేకనుక, ప్రభుత్వం చేస్తున్నది ఆంతకుమించి ఏమీలేదని అన్నారు.

శ్రీపూర్ణ సుబ్బయ్య(కమ్యూనిస్టు)చర్చలో పాల్గొంటూ, ఈ ప్రభుత్వంలో వేలాది రూపాయలు దుర్వినియోగం కావట మన్నది మామూలు అయిపోయిందనీ, పెక్కుహాస్టల్స్, సహకార సంస్థలు మొదలైనవి ఇందుకు తార్కాణమనీ, ఆ సంస్థలకు సంబంధించిన ఆవినీతిపరులను శిక్షించకపోవటమేకాక, వారిని స్వేచ్ఛగా తిరుగనిస్తున్నారనీ అన్నారు.

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న మాట్లాడుతూ, ప్రభుత్వం తన ఆదాయాన్ని పెంచుకునేందుకు మద్యనిషేధాన్ని రద్దుచెయ్యాలనీ, అట్లాచేస్తే అదనపుశిస్తు చట్టాన్ని విరమించుకునేందుకు ప్రభుత్వానికి వీలుకలుగుతుందనీ చెప్పారు. హైకోర్టుతీర్పు ననుసరించి అసలు శిస్తువసూలు చేసే అధికారమే ప్రభుత్వానికి లేదంటూ లాకమీషన్ అధ్యక్షుడు వ్యక్తం చేసిన అభిప్రాయాన్ని ఆయన ఈ సందర్భంలో ప్రస్తావించారు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు(కమ్యూనిస్టు)మాట్లాడుతూ, అధికారుల జాబ్యం పెచ్చుమీరుతున్నదన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (స్వతంత్ర సభ్యుడు) ప్రసంగిస్తూ, వివిధ సెక్షన్లు సమర్పించిన అంచనాలను ప్రభుత్వం తిరస్కరించటం లేదన్నారు. ప్రభుత్వం చేస్తున్న దుబారాను సరిదిద్దితే, పెరుగుతున్న ధరలను నియంత్రించడానికి ఒక సంఘాన్ని నియమించవలసిన అవసరం కలదని కోరారు.

అమ్మకం పన్ను సవరణ బిల్లు

శాసనపరిషత్తు ఆమోదం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 30—ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ్యత్తు ఈ నేడు అమ్మకాల పన్ను సవరణ బిల్లుకు ఆమోదం తెల్పారు.

సభ్యత్తు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్ష స్థానంలో ఉన్నారు.

రెవిన్యూశాఖామంత్రి శ్రీమాకలరామచంద్రారెడ్డి అమ్మకాల పన్ను సవరణ బిల్లు ఉద్దేశ్యాలను వివరిస్తూ, ఇరువల్లరు. 5 కోట్లు వస్తాయనీ, (వణాళిక అమలు చేసుకోవాలంటే ఇది అవసరమనీ, దక్షిణాది రాష్ట్రాలలో ఒకే విధంగా ఈ పన్ను ఉండాలనే దృష్టితో ఇది సవరించబడిందని తెలిపారు.

శ్రీ రామచంద్రారెడ్డి ఇంకా ఇలాచెప్పారు. 1957 ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకం పన్ను చట్టం క్రింద "వ్యాపారి", "అమ్మకము" అను పదముల నిర్వచనములలో పన్ను "వ్యాపారము" అనుపదము నిర్వచింపబడలేదు. క్లబ్‌లు లాడ్జీలవంటి కొన్ని లావాదేవీలు లాభము నాశించి జరుగటంలేదు. అందువల్ల అవి ప్రస్తుతం పన్ను తప్పించుకొనుచున్నవి. అట్టి లావాదేవీలను చేర్చుటకు వీలుగా "వ్యాపారం" అను పదమును నిర్వచింప ఉద్దేశించడమైనది.

"(వణాళికా సంఘం ఉపాధ్యక్షుని కోరికపై దక్షిణ రాష్ట్రములలో అమ్మకం పన్ను రేట్లను ఒకే విధంగా తెచ్చుటకు గల అవకాశాలను చర్చించేందుకై దక్షిణ రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు, కేరళ ఆర్థిక శాఖ కార్యదర్శుల సమావేశం 1965 అక్టోబరు 26 వ తేదీన ఎర్రగడ్డలో జరిగింది. ఇతర విషయములతోపాటు అమ్మకపు పన్ను సాధారణ రేటును రెండు శాతంనుండి మూడు శాతంవరకూ పెంచుటకు వీలున్నదని ఆ సమావేశంలో స్థూలంగా నమ్మతింపి, ఆ ప్రకారం పన్ను పెంచుటకు నిర్ణయించబడింది.

—:o:—

చేనేతకు ముదరా బదులుగా కొత్త పథకం

ప్రభుత్వం పరిశీలన మంత్రి శ్రీ చెన్నారెడ్డి వెల్లడి

("ఆంధ్ర పత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 30: శ్రీయుతులు ఎ. పర్వేశ్వరావు, వి. సత్యనారాయణ, వేమయ్యగార్లు నేడు శాసన సభలో అడిగినప్రశ్నలకు ఆర్థికమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిసమాధానమిస్తూ చేనేత రంగంలో ముదరా పథకం స్థానే ప్రత్యామ్నాయపథకాన్ని చేబట్టే అవసరము గురించి, భారతప్రభుత్వంతో పరిశీలిస్తున్నామని చెప్పారు.

1962—63 లో రు 3367,415, 1963—64 లో రూ. 51,50000 లు, 1964—65 లో రూ 5923000 లు ముదరాగా యిచ్చామన్నారు.

శ్రీ దేవయ్య అడిగిన మరొక ప్రశ్నకు మునిసిపల్ వ్యవహారాలశాఖామంత్రి శ్రీ చెంచురామానాయుడు సమాధానమిస్తూ రాష్ట్రంలోని మునిసిపల్ ప్రాంతాలలో చెత్త చెదారాన్ని ఎరువుగా మార్చడంకోసం కేంద్ర ప్రభుత్వం మూడవ ప్రణాళికా కాలంలో రాష్ట్రంలో నెలకొల్పదలచిన మూడు కర్మాగారాలలోను ఒకదానిని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయవలసినదిగా కేంద్రాన్ని కోరామని కాని, ఈ ప్రతిపాదనను కేంద్రంతోసి పుచ్చినదని తెలిపారు.

మరొక ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబిస్తూ 1963 లో విద్యుచ్ఛక్తి పరికరాలను దొంగిలించిన నేరానికి గాను 41 మందిని అరెస్టు చేసి శిక్షించడం జరిగిందన్నారు పోయిన వస్తువుల విలువ 38131 రూపాయలు కాగా, తిరిగి దొరికిన వస్తువుల విలువ 3914 రూపాయలు ఉంటుందని ఆయన చెప్పారు.

—:o:—

వ్యవసాయానికి వాడే ట్రాక్టర్లు

ప్రభుత్వానికి ఓనర్ల నివేదిక

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 29: నెల్లూరు జిల్లాలో వ్యవసాయం కోసం వాడే ట్రాక్టర్ల వోనర్లు యీ రోజు ముక్కడ ముఖ్యమంత్రి శ్రీకాసుబ్రహ్మానందరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి రవాణా మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తిని కలుసుకొని ట్రాక్టర్లకు మోటారు వాహనాల పన్నుల చట్ట నిబంధనలు వర్తింప చేయటంలో ఉత్పన్నమవుతున్న సాధకబాధకాలను వివరిస్తూ ఒక నివేదికను సమర్పించారు.

ఆ చట్టంలో ఉటంకించిన వ్యవసాయ పనులు అనేదానికి విస్తృతమైన అర్థం తీసుకోవాలని జిల్లాలో యీ ట్రాక్టర్లు తిరగటానికి ఎలాంటి అడ్డంకులు ఉండకూడదని వ్యవసాయానికి ట్రాక్టర్లను ఉపయోగించుకోవానికి రైతులకు సంపూర్ణమైన స్వేచ్ఛ ఉండాలని ఆ నివేదికలో వారు కోరారు.

నౌబత్ పహాడ్ వద్ద ఆక్రమణలు

శాసనసభలో సభ్యుల తీవ్ర విమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 1 : నౌబత్ పహాడ్ ప్రాంతంలో ప్రభుత్వ భూముల ఆక్రమణ ఆక్రమణల సమస్య నేటి ఉదయం ప్రశ్నోత్తరాల సమయంలో చర్చకు వచ్చింది.

ఈ విషయంపై రెవిన్యూమంత్రి శ్రీ మాకల రామచంద్రారెడ్డిపై సభ్యులు ప్రశ్నల వర్షం కురిపించారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణలను ఖాళీ చేయించే విషయంలో ప్రభుత్వం అవలంబిస్తున్న ద్వంద్వైఖరిని సభ్యులు విమర్శించారు.

పెద్దభూస్వాములు, రాజకీయులకు ప్రభుత్వం అలుసు ఇస్తోందని, భూమిలేని పేదల విషయంలో మాత్రం కఠినవైఖరిని అవలంబిస్తున్నదని సభ్యులు పేర్కొన్నారు. ఈ అభిప్రాయాన్ని రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ఖండిస్తూ, ప్రభుత్వ భూముల ఆక్రమణలన్నింటిని ఖాళీచేయించేందుకు అవసరమైన చర్యలు తీసుకొనగలమని చెప్పారు.

శ్రీ ఎ. పర్వేశ్వరరావు అడిగిన ప్రశ్నకు రెవిన్యూమంత్రి సమాధానమిస్తూ, శాసనసభ బడ్జెట్ సమావేశం సమయంలో సమర్పించిన జాబితాలో పేర్కొనబడనికంటే నౌబత్‌పహాడ్‌ప్రాంతంలో కొత్తగా ఆక్రమణలు జరిగినట్టు ప్రభుత్వానికి తెలియ దన్నారు.

ఆ ప్రాంతంలో ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న 68 మందికి ఖాళీచేయవలసిందిగా గత అక్టోబర్‌లో నోటీసు ఇవ్వడం జరిగిందని ఆయన చెప్పారు.

ఖాళీచేయవలసిందిగా ఎవరెవరికి నోటీసులు ఇవ్వడం జరిగింది, కొత్తజాబితా దాఖలుచేయడం మంచిదని శ్రీ వంకా సత్యనారాయణ సూచించారు.

రెవిన్యూమంత్రి : త్వరలో నేను ఆ జాబితాను సభకు సమర్పిస్తాను.

వావిలాల : ఆ ప్రాంతంలో పెద్ద భవనం నిర్మిస్తున్న "ఒక పార్టికి" ఖాళీచేయవలసిందిగా నోటీసు ఇచ్చారా ?

రెవిన్యూమంత్రి : ప్రభుత్వాధికారిదర్యాప్తు జరిపిన అనంతరం ఒక వ్యక్తి 450 చదరపు గజాల ప్రభుత్వభూమిని ఆక్రమించుకున్నట్టు తెలుసుకొని, ఖాళీచేయవలసిందిగా ఆతనికి నోటీసు ఇచ్చారు.

తెన్నేటి : ఈ 450 చదరపు గజాలు వాస్తవరూపగా భవనం నిర్మించబడుతున్న ప్రాంతమా? లేక ఆ భవనానికి ముందు ఖాళీస్థలమా ?

రెవిన్యూమంత్రి : ఈ విషయంపై నావద్ద సమాచారం లేదు. అయితే దర్యాప్తు చేస్తాము.

శాసనసభ బడ్జెట్ సమావేశం కాలంలో సమర్పించిన జాబితా ప్రకారం భూములు ఆక్రమించుకున్న వ్యక్తుల సంఖ్య 123 అని రెవిన్యూమంత్రి తెలిపారు.

ప్రభుత్వాధికారి రికార్డులను పరిశీలించిన మీదట 68 మంది మాత్రమే ఆక్రమ ఆక్రమణలకు దిగినట్టు తేల్చారని, మిగతావారికి మినహాయింపు సౌకర్యం కల్పించబడిందని ఆయన తెలిపారు.

కడప గవర్నమెంటు ఆర్ట్సు కాలేజీ చెందిన ఎన్. సి. సి. విద్యార్థులకు జిల్లా కలెక్టర్ శ్రీ ఆర్. ఎం. శాస్త్రికి ఎన్. సి. సి. దినోత్సవం సందర్భంలో గౌరవ వందనం సమర్పిస్తున్న దృశ్యం. కాలేజీ ప్రిన్సిపల్ శ్రీ వై. విశ్వనాథం కలెక్టరు ప్రక్కన వున్నారు.

ఈమని సమితి రద్దు వ్యవహారం

ప్రభుత్వం నోటీసుకు ఆమోదం

తెనాలి, డిసెంబరు 1: ఈమని సమితిని ఎందుకు రద్దు చేయరాదో, ప్రభుత్వం సంజాయిషీ అడుగుతూ జారీ చేసిన నోటీసును చర్చించటానికి యిక్కడకు పదిమైళ్లలో ఉన్న ఈమని గ్రామంలో ఈమని పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం జరిగింది. ఉపాధ్యక్షుడు శ్రీ కె. వి. కృష్ణయ్య అధ్యక్షత వహించారు. అధ్యక్షుడు సమావేశానికి మూడు గంటల ముందు తమ రాజీనామాను, బి. డి. ఒ. కు సమర్పించారు.

ప్రభుత్వం అడిగిన సంజాయిషీ గురించిన తీర్మానం దృష్ట్యా ఎజెండాలోని ఇతర అంశాలను చర్చించటం వాయిదా వేశారు.

సమితిని రద్దు చేయటానికి ఆంగీకరిస్తూ సమితి తీర్మానం ఆమోదించింది. ప్రభుత్వం పేర్కొన్న అవకతవకలు ఉన్నమాట వాస్తవమేనని తీర్మానంలో తెలియజేసింది. తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ శ్రీ వెలగళ్ళ సత్యనారాయణ ప్రభుత్వం, అవకతవకలు అన్నది, సమితి అధ్యక్షుని చర్యలను, కార్యనిర్వాహక వర్గం చర్యలను ఉద్దేశించి అని, సమితిని గురించిన రెండు విమర్శలు సమితి అధ్యక్షుని చర్యలకు అసమ్మతి ప్రకటించటమే గాని వేరు కాదనీ, అన్నారు.

సమితిని రద్దుచేస్తూ చేసిన తీర్మానానికి అనుగుణంగా 24, ప్రతికూలంగా 16 వోట్లు వచ్చినవి. (స్వ.వి.)

రాష్ట్ర వార్తలు

గుంటూరు శంకర మఠంలో శ్రీ శారదాదేవి ప్రతిష్ఠ

గుంటూరు, నవంబరు 30 : ఇక్కడ శ్రీరామనామ క్షేత్రం సమీపంలో పార్వతీపురంలో నిర్మింపబడిన శంకరమఠంలో శ్రీ శారదాదేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం 1966 ఫిబ్రవరి 9వ తారీఖున జరుపుటకు నిశ్చయింపబడింది.

శ్రీ శృంగేరీ పీఠాధిపతులు శ్రీ శంకరాచార్య స్వామి సర్వోపద్రష్టగా యీ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

ఈ సందర్భంలో గుంటూరులో శత చండీయాగము, మహారుద్ర యాగము కూడ జరుపుటకు నిర్ణయం జరిగింది. ఈ కార్యక్రమంతా నిర్వహించటానికి ఒక కమిటీ ఏర్పడింది. ఆ కమిటీకి శ్రీ దేశిరాజు హనుమంతరావు పంతులు అధ్యక్షులు, శ్రీ కల్లూరి చంద్రమౌళి ఉపాధ్యక్షులు, శ్రీ వి. ఎస్. ఆర్. మూర్తి కార్యదర్శి.

శ్రీ శంకరస్వామి జనవరి మాసాంతములోనే గుంటూరుకు రాగలరని ఆశింప బడుతోంది.

పిట్టలవాని పాలెంలో పోతరాజుకు సన్మానం

పిట్టలవాని పాలెం, నవంబరు 30: వీరచక్ర శిరుదుగ్రహీత హవల్దార్‌పోతరాజుకు స్థానిక జిల్లా పరిషత్ హైయర్ సెకండరీ స్కూలులో నవంబరు, 14 వ తేదీ సాయంత్రం ఘన సన్మానము జరిగింది. ఉదయం డాక్టరు సుబ్బరాజు జాతీయ పతాకావిష్కరణ గావించారు. శ్రీ పోతరాజును ఎడ్లబండిపై పురవీధులగుండా ఊరేగింపు చేశారు. సన్మాన సభకు డాక్టరు శ్రీ కొడాలి వీరయ్యచౌదరి అధ్యక్షత వహించారు. శ్రీ ఇ. కృష్ణమూర్తి రెడ్డి అతిథి పరిచయం చేశారు. పాటశాలలో తెలుగు పండితులు శ్రీ ఇక్కుర్తి అంజనేయులు సన్మాన పద్యరత్నములు చదివారు.

ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. పార్థసారథి స్కూలు తరపున హవల్దారుపోతరాజును ఉన్నత శాలువను బహూకరించారు. శ్రీ పోతరాజు వీరోచిత కృత్యాలను ప్రశంసించారు. శ్రీ కె. కోటంరాజు నూతన నక్షత్రములు బహూకరించారు. శ్రీ డి. ఎల్. సుందరరావు, శ్రీ ఎస్. బి. సోమయాజులు, శ్రీ డి. సదాశివరెడ్డి శ్రీ కె. వెంకటరాజు, ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ పోతరాజు, సన్మానమునకు సమాధాన మిస్తూ, రక్షణనిధికి విరివిగా విరాళాలు ఇవ్వవలసిందని, యువకులను సైన్యములో చేరవలసిందని ఉద్బోధించారు.

శ్రీ కృష్ణమూర్తి రెడ్డి వందన సమర్పణతో సభ ముగిసింది. తర్వాత చలన చిత్ర ప్రదర్శన జరిగింది.

అతిథులకు పంచాయతీ అధ్యక్షులు శ్రీ వి. నూరవరాజు విందు చేశారు. స్కూలు తరపున దేశరక్షణ నిధికి 350 రూ. సమర్పించారు.

గుడివాడ తాలూకాలో లచ్చన్న పర్యటన

గుడివాడ, నవంబరు 29 : ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర పార్టీ అధ్యక్షులు సర్దార్ గౌతు లచ్చన్న, గుడివాడ పంచాయతి సమితి ఉపాధ్యక్షులు శ్రీ పర్వతనేని బ్రహ్మారావు, డాక్టర్ గుళ్ళపల్లి గోపాలకృష్ణమూర్తి, శ్రీ పిన్నమనేని భూపతిరాయుడు, పశ్చిమ గోదావరి జిల్లా స్వతంత్ర పార్టీ అధ్యక్షులు శ్రీ కొమ్మారెడ్డి బాపయ్య చౌదరి ప్రభృతులు శ్రీ లచ్చన్నగారు, గుడివాడ తాలూకాలలో సుమారు 25 గ్రామములు సందర్శించి, అదనపు భూమిపన్ను చట్టము గూర్చి హైకోర్టు తీర్పు, సుప్రీంకోర్టుకు వెళ్లనున్న సందర్భంలో రైతాంగము యొక్క కర్తవ్యమును గూర్చి రైతులకు వివరించారు.

ఈ సందర్భంలో గుడివాడ తాలూకా పెదవిరివాడ గ్రామంలోని రైతాంగం వారి సాధక బాధకాలను శ్రీ గౌతులచ్చన్నకు తెలియజేశారు.

కొత్తపేట సమితి అధ్యక్షుడు శ్రీ చింతా వెంకట్రామయ్య ప్రభృతులు విచ్చేశారు. సదస్సుకు శ్రీరామరాజు వందనసమర్పణచేశారు. (స్వ. వి.)

శ్రీ 'ద్వారం' వారి వార్షికోత్సవం

సంగీత గురుకులం ఏర్పాటు

మధిర, నవంబర్ 28— 'సంగీత కళానిధి' 'పద్మశ్రీ' డా. ద్వారం వెంకటస్వామినాయుడు ప్రథమ వర్ధంతి ఉత్సవం యిక్కడ అత్యంత వైభవంగా జరుపబడింది. ఈ సందర్భంలో శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడు మెమోరియల్ సంగీత గురుకులమును మధిరలో స్థాపించి గురుకుల పతిగా శ్రీ వెంకటస్వామి నాయుడుగారి శిష్యులు శ్రీ సంగీత మీరా సాహెబ్‌ను నియమించారు. ఈ ఉత్సవానికి మధిర పంచాయతి సర్పంచి శ్రీ కోనా విశ్వనాథం అధ్యక్షత వహించారు. మధిర సమితి అధ్యక్షులు శ్రీ మేమిరెడ్డి ప్రతాపరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

ఉదయం 9 గంటలకు శ్రీ ద్వారంవారి చిత్రపటాన్ని పురవీధులలో మంగళనాదాలతో వూరేగించుకుంటూ సభాస్థలి శ్రీ పుల్లఖండం పురుషోత్తం గుప్తా సత్రానికి చేరి ఆచ్చట శ్రీ కుంకలగుంట లాల్‌సాహెబ్, శ్రీ గోపనీడు హనీఫ్ సాహెబ్‌గార్ల నాగస్వర కచ్చేరి జరిగింది. అనంతరం శ్రీయుతులు ముదునూరి రామారావు, ముదునూరి రాధాకృష్ణమూర్తి, మిరియాల నారాయణప్రసంగించారు.

మధ్యాహ్నం మధిర వాస్తవ్యులు శ్రీ కె. శంకరశాస్త్రి సంగీతకచ్చేరి జరిగింది. శ్రీ చదలవాడ సుబ్బయ్య ఫిడేలు, శ్రీ ముదునూరి రాధాకృష్ణమూర్తి మృదంగం, శ్రీ రాయపట్నం శ్రీరాములు కంజిర వాయించారు. శ్రీ సంగీత మీరా సాహెబ్ హార్మోనియం కచ్చేరి, ఆయన శిష్యులు శ్రీ షేక్ లాలా సాహెబ్ క్లారినెట్ కచ్చేరి జరిగాయి. శ్రీయుతులు చెరుకూరి రామచంద్రరావు, అన్నంగి శ్రీరాములు సహకారంగా ఫిడేలు వాయించారు. శ్రీ బూర్గుల రామనాథశాస్త్రి మృదంగం వాయించారు. తరువాత శ్రీ విరగంధం సుబ్బారావుచే 'శ్రీ కృష్ణరాయబారం' హరికథా గానం చేయబడింది.

మధిర వాస్తవ్యులు, ఉప సర్పంచి శ్రీ కందగల్లు వెంకయ్య, శ్రీ చెరుకుమిల్లి వెంకటేశ్వర్లు ఇతర ప్రముఖుల సహకారంతో సంగీత గురుకులం స్థాపించబడింది.

మద్దులపల్లి పాఠశాల భవన ప్రారంభోత్సవం

ఖమ్మం, నవంబరు 30 : తిరుమలాయపాలెం పంచాయితీసమితిలోని మద్దులపల్లి గ్రామంలో పాటశాలాభవనమునకు పంచాయితీఉపాధ్యక్షుడు శ్రీ లక్ష్మీనరసయ్య యిటీలం ప్రారంభోత్సవం చేశారు. ఈ భవనం 12,080 రూ. ఖర్చుతో నిర్మించారు.

సమితి అధ్యక్షుడు శ్రీ భువన సుందరరెడ్డి, మంత్రికి స్వాగతం చెప్పారు. శ్రీ వెంకటరావు, చందాలువేసి భవన నిర్మాణం చేసినందుకు గ్రామస్థులను అభినందించారు.

మంత్రి గ్రామస్థుల ఉత్సాహోత్సాహాన్ని మెచ్చుకొని, రక్షణనిధికి విరివిగా విరాళాలు యివ్వవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

బి. డి. ఒ. శ్రీ ఎస్. సీతారామరెడ్డి వందన సమర్పణ చేశారు.

భారత్ నేపాల్ మధ్య సంబంధాల పెంపు

— రాజు మహేంద్ర ఆకాంక్ష

వారణాసి, డిసెంబరు 1 : అనాది నుండి నేపాల్ భారత దేశాల మధ్య వున్న బంధాలు యిప్పుడు ప్రజలు, రెండు దేశాల ప్రభుత్వాలు చేస్తున్న కృషి వలన మరింత దృఢతరం కాగలవని రాజు మహేంద్ర నేడు అన్నారు.

వారణాసి జగర్ మహాపాలిక నిర్మించిన సన్మాన సత్రాలకి రాజు మహేంద్ర సమాధానం చెబుతూ నేపాలీ సంప్రదాయాలుగా నేపాల్ ప్రజలకు పురాతన నగరమైన కాశీతో సంబంధాలు ఉన్నాయని అన్నారు.

రవాణా సౌకర్యాలు సరిగా లేని సమయాలలో కూడ నేపాల్ ప్రజలు కాశీకి విధ్యుక్తమైనటం, విశ్వనాథుని సందర్శించటం జరుగుతుండేది. ఇప్పటికీ యీ పురాతన ఆచారం కొనసాగుతూనే ఉన్నది. ఇకపై కొనసాగుతూనే ఉంటుంది. భారతదేశం తమకు చూపిన స్నేహ భావం తమ మనస్సులో చిరకాలం మెదులుతూనే ఉంటుందని శ్రీ మహేంద్ర అన్నారు.

గత అయిదు సంవత్సరాలుగా నేపాలులో ప్రజాస్వామ్య పద్ధతిపై పంతాయితీ పద్ధతి విజయవంతంగా కొనసాగుతూనే ఉన్నది. ఇప్పుడు నేపాలులో ఎటువంటి అలజడి లేక ప్రశాంతంగా ఉన్నది.

ఇప్పుడు నేపాల్‌లో ఎటువంటి నినాదాలు లేవు. ఇతర మిత్ర దేశాలు యిస్తున్న సహకారంతోనే పాక్ ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నది అని రాజు మహేంద్ర అన్నారు.

సారనాథ్ సందర్శన

ఇక్కడికి 5 మైళ్ళ దూరంలో గల సారనాథ్‌ను నేడు రాజమహేంద్ర, రాణీలత్ సందర్శించారు. 2500 సంవత్సరాల క్రితం బుద్ధుడు తన తుది సందేశాన్ని యిక్కడే ప్రవచించినట్లు చెబుతారు.

రాజు, రాణి సారనాథ్ చేరగానే వారికి సారనాథ్ భిక్కుమ్ ప్రధాన పూజారి స్వాగతం యిచ్చారు. కళాశాలల్లో చదువుతున్న వేలాది విద్యార్థులు విద్యార్థినులు రాజుకు రాణికి స్వాగతం చెప్పారు.

రాజ దంపతులకు కొన్ని ముద్రిత గ్రంథాలు బహూకరించారు. అక్కడి నుండి వారు బయలుదేరే ముందు యాత్రికుల పుస్తకంలో వారు సంతకం చేశారు.

—:o:—

నాట్యకళ కార్యాలయ ప్రారంభోత్సవం

విజయవాడ, నవంబరు 30 : ఇన్నాళ్ల నుండి ద్వైమాస పత్రికగా హైదరాబాదు నుండి వస్తున్న 'నాట్యకళ' 1966 ప్రారంభం నుండి మాసపత్రికగా విజయవాడ నుండి వెలువడుతుంది. ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడెమీ నిర్వహించే "నాట్యకళ" పత్రికసంపాదకులు అకాడెమీ అధ్యక్షులు శ్రీ పవన సూర్యచంద్రరావు. సహాయ సంపాదకులు శ్రీమతి ఎల్. శ్రీనర్రా గోపాలకృష్ణయ్య 'నాట్యకళ' కార్యాలయానికి ఉచితంగా భవనం యిచ్చారు. ఈ కార్యాలయానికి యీ సాయంకాలం ప్రారంభోత్సవం జరిగింది. అల్పాహారంతో జరిగింది. విజయవాడ రేడియోస్టేషన్ డైరెక్టరు శ్రీ ప్రతాపకృష్ణన్ ప్రారంభోత్సవం చేశారు. ప్రారంభోత్సవ సభకు శ్రీ విశ్వనాథ సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

శ్రీ పవన సూర్యచంద్రరావు స్వాగతం చెపుతూ, పత్రిక 30 సంవత్సరాల చరిత్రను వివరించి, 'నాట్యకళ'కు ప్రత్యేకంగా పత్రిక నిర్వహింపబడటం ప్రప్రథమంగా ఆంధ్ర దేశంలోనే అని, భారతదేశంలో బక్కి ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక అకాడెమీ మాత్రమే 'నాట్యకళ' పత్రికను నిర్వహిస్తున్నదని యితర ప్రాంతీయ అకాడెమీలు చేయటంలేదు అని ప్రకటించారు. వ్యాపారదృష్టితోకాక ప్రమాణకమైన స్థాయిలో యీ పత్రికను నిర్వహించేందుకు రసజ్ఞులందరూ సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

శ్రీయుతులు ఆచంట సూర్యనారాయణ మూర్తి, బి. వి. కృష్ణరావు, బందా కనకలింగేశ్వరరావు,నీలంరాజు వెంకటశేషయ్య పత్రికను ఆశీర్వదించారు.

సంగీతకళాశాల కళాకారులు శ్రీయుతులు ముదునూరి రమణమూర్తి, సూర్యారావు ప్రార్థనగీతం ఆలాపించారు. శ్రీ పోతుకూచి దేవ్, హిందీ విశేషన్, పుష్పమ్మతోట, విజయవాడ—2.

7 వేల టన్నుల బియ్యం ఎగుమతి

కృష్ణాజిల్లా నుంచి నవంబరు మాసంలో

బందరు, నవంబరు 30— "కృష్ణా జిల్లానుండి నవంబరు మాసములో 7100 టన్నుల బియ్యం, ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయటం జరిగింది. ఇందులో తెలుపు 5960 టన్నులు, మైసూరుకు 1040 టన్నులు ఎగుమతి చేయబడ్డాయి"ని జిల్లా సప్లయి ఆఫీసరు శ్రీ యస్. బాలాజీసింగ్ నేడు ఆంధ్ర పత్రిక విలేకరికి చెప్పారు.

ఎగుమతులకు తమకు వాగిన్లు సప్లయి కాకపోవటం ఒక సమస్యగా తయారైనదని కూడా వీరు చెప్పారు.

నూకలు ఎగుమతి విషయం గురించి ఇలా చెప్పారు: అక్టోబరు, నవంబరు మాసాల్లో చిత్తూరుకు 1500, అనంతపురంకు 900 టన్నులకు పర్మిట్లు యివ్వబడ్డాయని, ఈ ఎగుమతుల్లో కొందరు చెత్తరకం నూకలు సంపటం జరిగినందున, తాము గెయిన్ పర్చేసింగు అధికారులకు, ఎగుమతి చేసిన నూకల్లో నాణ్యంగా వుందేమో చూడాలని, ధరలు కూడా ఏ పరిస్థితిలో కూడా బియ్యం ధరకు మించకుండా, కొనుగోలు—అమ్మకంలో ఎంత శాతం లాభంతో అమ్ముతున్నారో పరిశీలించాల్సిందిగా అదేశించటం జరిగిందని శ్రీ బాలాజీ సింగ్ చెప్పారు.

నూకలకు కలెక్టరు ఆదేశాలపై తరుగు జిల్లాల ఎగుమతులకు పర్మిట్లు ఇవ్వటం జరుగుతుందని వీరు అన్నారు.

ఎ

నేను మీరాధనండి ..
నేను మీ ఇల్లాలు నండి ..
నామాట నమ్మండి
నేను చెప్పదలచుకున్న
అసలు రహస్యాన్ని వినండి!

త్రిసాదేవ్ ప్రొడక్షన్స్ వారి
అద్భుత రసవాహిత మధుర
ఉత్తమ

ఇల్లాలు
కలర్ ఈ బ్లాక్ అండ్ వైట్
కథ-కథనం: A. సంజీవరాజు సంగీతం: K.V. మహాదేవన్
కూనపు ముళ్ళపూడి వెంకటరమణ
నిర్మాత-కథ-దర్శకత్వం: L.V. ప్రసాద్ పూర్ణా ఆర్ట్స్



ప్రతి రాత్రి జరిగే హత్యల
కూపీ తీయుటకు
గూఢచారి O. S. S. 117
విజయవాడకు ఈ రోజే
వచ్చాడు !
నటరంగ్ లో
నేడే కలుసుకోండి!
టైమింగ్స్: రోజూ మ. 3—00
సా. 6—15 రా. 9—30
ఆదివారం: ఉ. 9—30
మ.3—00, సా.6—15, రా.9—30

ప్యానిక్
ఇన్ బ్యాంకాక్
(ఈస్ట్‌మన్ కలర్ ఫ్రాంస్కోప్)

ఈ చిత్రం గడించిన ప్రతిచోటా
క్రొత్త రికార్డు స్థాపించి,
ఈ పట్టణములోకూడా సరిక్రొత్త రికార్డు
స్థాపించనున్నది.

తొలిబాయి:

లిబర్టీ ...	3 వారాలు	రు.	1,30,037.80 నెట్
మరాటామందిర్	5 వారాలు	రు.	1,46,522.42 నెట్
వాజ ...	5 వారాలు	రు.	1,19,369.05 నెట్
ఆరోరా ...	2 వారాలు	రు.	30,699.48 నెట్
పూనా:	2 వారాలు	రు.	55,299.52 నెట్
బెంగుళూరు:	6 వారాలు	రు.	1,16,708.47 నెట్
కలకత్తా:	2 వారాలు	రు.	76,567.50 నెట్
హైద్రాబాదు:	2 వారాలు	రు.	40,048.00 నెట్

ఏ విధమైన ఫ్రీ పాసులు మొదటి రెండు వారములు చెల్లనేరవు.

అతిత్వరలో:
పూర్ణా—వైజాగ్; స్వప్నా—రాజమండ్రి; జీలామహల్—గుంటూరు, నెల్లూరు.
పూర్ణా ప్రొడ్యూస్ నిరుదల.

SUVARNA

దక్షిణఆఫ్రికా విమోచనంజరగనిదే ప్రపంచంలో ప్రగతి అసాధ్యం

— సమితిలో భారత్ హెచ్చరిక

సమితి (న్యూయార్క్) డిసెంబరు 2 : వలస తత్వం, జాతి విద్వేషణాతత్వం తూర్పుదేశ ఆఫ్రికాలోని దక్షిణార్థంలో బాగా నాటుకు పోయి ఉన్నాయి. అప్పుడే స్థితి అంధకార మయంగాను ప్రమాద భూయిష్ఠంగాను తయారైంది. వలస వాదం పీడ దుష్టులకాలం ప్రపంచంలో శాంతి ప్రగతి సాధింప బడతాయనడం అసంభవం" అని నిన్న సమితి సర్వ ప్రతినిధి సభలో భారత్ హెచ్చరించింది.

సర్వ ప్రతినిధి సభయొక్క 24 సభ్యుల ప్రత్యేక కమిటీ నివేదికపై మాట్లాడుతూ భారత రాయబారి శ్రీ పార్థసారథి 1960 నాటి తీర్మానానంతరం చాలా ఆఫ్రికా రాజ్యాలకు, వలస రాజ్యాలకు విమోచనం వచ్చిన దక్షిణాఫ్రికాకు మోక్షం రాలేదని, యింటుకు కారణం యీ సమితి సర్వ ప్రతినిధి సభలో వలస వాదాన్ని బలపరచే వారు ఉండటమేనని" ఉద్ఘాటించారు.

"ఏడెన్, అంగోలా, మొజాంబిక్, నైరుతి ఆఫ్రికా, రొడీషియాలకు విమోచనం ప్రసిద్ధించాలి. ఈ వలసల విర్మూలనకు భారత్ సంపూర్ణ మద్దతును పదా యిస్తుంది" అని ఆయన ప్రకటించారు.

"ఈ సందర్భంలో బ్రిటన్ కనుక ఇంకా మంచి విధానం అవలంబించి ఉంటే, గయానాకు కూడా స్వాతంత్ర్యం ఎన్నడో వచ్చి ఉండేదని" భారత ప్రతినిధి బ్రిటన్‌ను విమర్శించారు.

"వెంటనే వలస అన్నింటికీ స్వతంత్రం ఇవ్వాలన్న కోరిక నిర్దాక్షిణ్యమైనది, బాధ్యతా రహితమైనది"అంటూ బ్రిటిష్ ప్రతినిధి లార్డ్ కార్డన్ వ్యాఖ్యానించారు.

ఈ కోరికలు ఆయా వలస రాజ్యాలలో గల ప్రత్యేకావకాశాలను దృష్టిలోకి తీసుకోరం లేదని ఆయన అన్నారు.

పురపాలక సంఘాల బిల్లు

శాసనపరిషత్తు ఆమోదం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 2 : రాష్ట్రంలో పురపాలక సంఘాల ఎన్నికలను 1967 అక్టోబరు వరకు వాయిదా వేసే బిల్లును శాసన పరిషత్తువారు నేడు అంగీకరించారు.

మంత్రి శ్రీ ఎస్. వెంకటరామానాయుడు సభ్యుల విమర్శలకు సమాధానం చెబుతూ దేశంలో ఏర్పడిన అత్యవసర పరిస్థితి వల్ల ఎన్నికలు వాయిదా పడినవన్నారు. వార్డులు మార్చి ఒకసారి నిర్ణయమైన తరువాత పదేళ్ల దాకా మార్చడానికి వీలులేదని, ప్రత్యేకాధికారాలు ఉండే చోట పరిపాలన సంఘాలు పేరు మంగతి ఆలోచిస్తున్నామని తెలిపారు.

ఏజంట్లు కావలయును

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రిక, పచ్చి ఆంధ్రపత్రిక భారతులను వారి స్వంత బాధ్యతపై నియమించుకొనుటకున్నూ వెండరు, కావలెను

ఊరు:	జిల్లా :
చెరుకుపల్లి —	గుంటూరు
అశ్వారావుపేట —	ఖమ్మం

మేనేజరు, ఆంధ్రపత్రిక

★ ★ జై ★ ★

జై జవాన్ .. జై కిసాన్ ..



(జెమినీ వారి
మహత్తర తెలుగు చిత్రం

ఆడబ్రతుకు

దర్శకత్వం. వేదాంతం రాఘవయ్య
సంగీతం- విశ్వనాథన్-రామమూర్తి
పాటలు-పినారాయణరెడ్డి- ఆచార్య ఆత్రేయ
మాటలు-ఆచార్య ఆత్రేయ

సవయగ

దేశరక్షణ నిధికి విరివిగా విరాళా లివ్వండి.

శుభాభినందనలు

మదరాసులో బయలుదేరినది మొదలు
మా ఊరు వచ్చేవరకు

తిరుపతి — రు 1 00.000
భీమవరం — రు 1.00 000
తెనాలి — రు 1.00.000

మొత్తములలో విజయ పరంపరల నందుకుంటూ, విజయోత్సాహంతో, విజయవిహారం చేసుకుంటూ— విజయవాడకు విచ్చేసిన

శ్రీ యన్. టి. రామారావుగారికి చలనచిత్ర కళాకారులకు, యన్. టి. ఆర్. నేషనల్ డిఫెన్స్ ఫండ్ కమిటీ సభ్యులకు ఇదే

మా స్వాగతం! సుస్వాగతం

మీ అకుంఠిత దేశ సేవా నిరతికి కార్యదీక్షకు
మా హృదయపూర్వక -భినందనలు.

ఆంధ్ర ప్రజానీకం!

మీ కృషిని దిగ్విజయం చేసి ఆంధ్ర గౌరవం కాపాడుతుందని విశ్వసిస్తున్నాం.

ఎన్. ఎ. డి.
విజయవాడ-3.

మీ వ్యవసాయ ఉత్పత్తిని వృద్ధిపరచుటకు బల్గేరియా ట్రాక్టర్లు
వ్యవసాయమును యంత్రములద్వారా నిర్వహించి
మన శత్రువుల సవాలును ఎదుర్కొనండి

బోల్గార్ ట్రాక్టరు



ఇది పైడ్రాలిక్ లిఫ్టుతో పల్లెటూరిదయో నుంచే ట్రాక్టరు. మామూలు ట్రాక్టర్లకంటే ఇది శ్రేష్ఠతరమైనది. అనేక ప్రయోజనములు దీనివి.

చిన్నతరహా వ్యవసాయం మనలను పిలుగా చేయడమే కాక్కు రకముల ఎక్విప్‌మెంటులను అమర్చడానికి వీలుగా నిర్మింపబడింది. మంచు గుణం మిశ్రమంగా కలపటంవల్ల దానిమీద ఎక్విప్‌మెంటును అమరేటు చేయడానికి డ్రైవరుకు సులభంగా వుంటుంది.

దీనిమీద అమర్చిన ఎక్విప్‌మెంటుకు మెషినులు పరికరములకు టూల్ కారియర్ మంచి గానే వుంటుంది. దీని ప్లాట్‌ఫారం ఏటవాలుగా వుంటుంది. అది ఫ్లోర్ లెవల్‌లో అమర్చబడింది. అందువల్ల మెషిన్ సర్దుకొని అమర్చడానికి వీలుగా వుంది, మార్కెట్ స్ప్రెడింగ్, బరువు మెంబరు, లోతులు, పళ్ళు, కత్తులు వగైరాలతో ఎట్టి పరిస్థితులలో నైనా వాడుటకు అనుకూలముగా వుండును,



20—22 h. p.

B. Engine —Type: Four-cycle, water-cooled Diesel: Output 20-22 h. p; Crank shaftspeed 1750 rpm; Number of cylinders—2; Cylinder Bore—95 mm Stroke—120 mm; Fuel—Diesel oil; Fuel consumption: 205 2% g (h.p) hr. Start—By electric Starter; weight without clutch—300 kg.

C. Power Transmission —
Clutch—dry, single—disk with an additional clutch for the Power take off shaft
Speed gear Box — Three - range, three-shaft, four gears 12 speeds. all reversible.
Differential — Common type taper, two-planetary wheels blocking.
Final drive — Spur gear, straight teeth, transmission ratio 6.6

30 H.P. Crawler Tractors and 500 cc Two wheeler Tractors will also be available.

విజయములు:
ఇండియా అంతటికీ సోల్ డిస్ట్రిబ్యూటర్లు

భారత్ స్కూటర్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ (ప్రై) లిమిటెడ్.
రాజాభవన్ - పాన్ బజార్, సికింద్రాబాద్.

Phone: 74232 Grams; AUTOCYCLE

NP-B-BT-7-65

జయం మనదే! జయం మనదే! జయం మనదే! జయం మనదే!

"జయం మనదే"

జాతీయ రక్షణనిధి వసూళ్ళకై ఆంధ్రదేశమంతటా పర్యటన చేస్తూ, ప్రదర్శనలిస్తూ, విజయవాడ విచ్చేసిన

శ్రీ యన్. టి. రామారావు

ఇతర కళాకార బృందానికి ఇదే మా సుస్వాగతం!

ఇప్పటికి మీరు 5 ప్రదర్శన లిచ్చారు
5,00,000 ల రూపాయలు వసూలు చేశారు.

శెభాష్!

కాని కేవలం డబ్బు మాత్రమే గాదు. అఖిలాంధ్ర ప్రజానీకం యొక్క హృదయాలను, ప్రేమ, అభిమానాలను చూరగొన్న మీ కళాహృదయాల కివే మా జోహార్లు!

ఎటు చూచినా ఉత్సాహం! ఉత్తేజం! ఉద్రేకం! వెల్లి విరిసిపోతుంది!
ఇది ఒక్క చలం చిత్ర కళాకారులకు మాత్రమే సాధ్యం!

దేశభక్తి, వీరజవానుల యెడల అనురక్తి, స్వాతంత్ర్యం కాపాడుకునే శక్తి, మన విద్యుక్తధర్మ ప్రవృత్తి ముక్కోటి ఆంధ్రులలో రేకెత్తించిన

మన శ్రీ యన్. టి. రామారావు,
వారి మిత్రకళాకార బృందం, నిజంగా ధన్యజీవులు!

విజయవాడ పౌరులారా! మహాజనులారా!

భారత స్వాతంత్ర్య సమరంలో అమోఘమైన త్యాగాలుచేసి అశేష కీర్తి నార్జించారు మీరు

నేడే! సాయంత్రం 6 గంటలకు ఆంధ్ర జింఖానా క్లబ్ గ్రౌండ్స్‌లో

ఆంధ్రప్రదేశ్ రెవెన్యూశాఖామాత్యులు, గౌరవనీయులు
శ్రీ సూకల రామచంద్రారెడ్డిగారి
అధ్యక్షతను మహా ప్రదర్శనలు జరుగుతాయి.

ఉదయం సాయంత్రం విజయవాడ పట్టణ వీధులలో కళాకారులంతా తిరిగి యుద్ధనిధికి యాచిస్తారు
మీరు వేలు, లక్షలుగా పచ్చి - లక్షలు, లక్షలుగా విరాళాలివ్వండి! ఇది మీ ధర్మం! మా విజ్ఞప్తి

ఇట్లు
విజయా పిక్చర్స్ - విజయవాడ-3

జై హింద్! జై జవాన్! జై కిసాన్!

జయం మనదే! జయం మనదే! జయం మనదే! జయం మనదే!

జయం మనదే!
— oOo —

రాయలసీమ క్షామ బాధితులకున్నూ, విజయవాడ వరద అగ్నిబాధితుల కుటుంబాలకున్నూ, పోలీసు కుటుంబాల సంక్షేమముకొరకున్నూ, అభినవరాముని వలె అడుకొని భూరివిరాళ మొసగి అర్థత్రాణ పరాయణుడని పేరుగన్న

శ్రీ N T. రామారావుగారు

తమ లోటి నటీబృందంతో వీరి జవానుల సహాయ నిధికై తిరుపతి, భీమవరం, తెనాలి, గుంటూరు పట్టణములలో వినోద ప్రదర్శన లిచ్చి

నేడే

విజయవాడ పట్టణములో ఉదయం 10-30 గం. నుండి 11-39 గం. వరకు నెం. 1 టవునులోనూ, 3.00 గం. నుండి 5.00 గంటలవరకు నెం. 2 టౌనులోనూ వీధులలో విజయవాడ పట్టణ పౌరులను యాచించి - సాయంత్రం గం 6-00 లకు ఆంధ్ర ప్రదేశ్ రెవిన్యూ శాఖా మాత్యులు

శ్రీసూకల రామచంద్రరెడ్డి గారి అధ్యక్షతను,

ఆంధ్ర జింఖానా క్లబ్ అవరణలో

వినోద ప్రదర్శన లిచ్చుటకు పిల్చిన శ్రీ ఎన్.టి. రామారావుగారి వారి బృందమునకు యిదేమాసుస్వాగతము. విజయవాడ పౌరులెల్లరున్నూ కార్యక్రమములలో పాల్గొని శ్రీ ఎన్.టి రామారావుగారి కార్యక్రమములు జయప్రదము చేయగలందులకు మా విజ్ఞప్తి,

శ్రీ లక్ష్మీనారాయణ పిక్చర్స్,
గాంధీనగరం, విజయవాడ

Printed and published for Nageswara Rao Estates. Private Ltd., by S. Radhakrishna at The Andhra Patrika Press, Gandhinagar. Vijayawada-3 Editor: S. Sambhu Prasad. Phone. Vijayawada 2667 660